# జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన హరిచందన దాసరి



కలెక్టర్‌కు స్వాగతం పలికిన ఎస్.పి., అదనపు కలెక్టర్‌లు, పలు శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు 2లో...


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 9, జనవరి 2024 16 పేజీలు


# గెలుపే లక్ష్యంగా..



- పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ సమాయత్తం
- కోఆర్డినేటర్ల నియామకం
- గడువులోపే గ్యారెంటీల అమలుకు చర్యలు
- ఇందిరమ్మ పథకంలోకి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

ప్రభాతవార్త, సూర్యాపేట : జరగబోయే లోక్‌సభ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఫిబ్రవరి మాసంలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం కనిపిస్తుండడంతో మెజార్టీ స్థానాల్లో గెలుపొందేందుక దృష్టిసారించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరుస సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ శ్రేణులను ఇప్పటి నుండే అప్రమత్తం చేస్తున్నారు. 2023 డిసెంబర్ 7న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టింది. నెల రోజుల పూర్తి అయిన సందర్బంగా సాధించిన విజయాలను ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసిన విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అమలు చేయల్సిన అంశాలనే సైతం సమర్ధవంతంగా ముందుకు తీసుకెళ్లేందకు క్షేత్ర స్థాయి నుండి చర్యలు తీసుకుంటున్నారు. అనుకున్నట్లుగానే ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి ఐదు గ్యారెంటీలకు పెద్ద ఎత్తున ధరఖాస్తులు స్వీకరించారు.

వివరాలు 2 లో..



# నల్లగొండ మున్సిపల్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాస తీర్మానం

- తాత్కాలిక మున్సిపల్ చైర్మన్‌గా అబ్బగోని రమేష్‌గౌడ్
- ఓటింగ్‌పై అభ్యంతరాలుంటే ఫిర్యాదు చేయవచ్చు
- ఇంచార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్
- నూతన మున్సిపల్ చైర్మన్‌గా బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ?



నల్లగొండ అర్బన్, జనవరి 08, ప్రభాతవార్త: నల్లగొండ మున్సిపాలిటీని హస్తం పార్టీ చేజిక్కించుకున్నది. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డికి వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన తీర్మానం నెగ్గింది. జిల్లా ఇంచార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్, మున్సిపల్ కమీషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు సమక్షంలో సోమవారం నిర్వహించిన ఓటింగ్‌లో కాంగ్రెస్‌కు అనుకూలంగా 41 ఓట్లు, బిఆర్‌ఎస్‌కు 5ఓట్లు వచ్చాయి. పట్టణానికి చెందిన 8వ వార్డు కౌన్సిలర్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన పిల్లిరామరాజు యాదవ్ తటస్థంగా ఉండగా, బిజెపిఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. నల్లగొండ మున్సిపాలిటీలో మొత్తం 48కౌన్సిలర్లు ఉన్నారు. వీరిలో బిఆర్‌ఎస్ 20 మంది సభ్యులు ఉండగా, కాంగ్రెస్ 20, బిజెపి 6, ఎంఐఎం ఒకటి, స్వతంత్రులు ఒకరు చొప్పన కౌన్సిలర్లు, 2020 మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందారు. 2వ పేజీలో...

# కోదాడ ఎంపిపి రాజీనామా

కోదాడ రూరల్, జనవరి 8 ప్రభాతవార్త : కోదాడ ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి సోమవారం తన పదవికి రాజీనామా చేసింది. స్వంత పార్టీ ఎంపిటిసిలు అవిశ్వాసం ప్రకటించడంతో ఈ నెల 17న అవిశ్వాసం పై సమావేశం జరగనున్న నేపద్యంలో ఎంపిపి రాజీనామా చేసినట్లు సమాచారం. 8లో...

నలుగురు నిందితులు అరెస్ట్
168 గంజాయి ప్యాకెట్ల (336 కిలోలు)గంజాయి,

## అక్రమ గంజాయి రవాణా చేస్తున్న
# అంతర్ రాష్ట్ర నిందితుల అరెస్ట్

నల్లగొండ జిల్లా యస్.పి.చందనాదీప్తి



ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మికంగా తీసుకొన్న మాదకద్రవ్యాల నిర్మూలన లో భాగంగా, తెలంగాణ రాష్ట్ర డిజిపి గారి ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా గంజాయి,మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపి నిరంతర నిఘాలో భాగంగా సోమవారం నమ్మదగిన సమాచారం మేరకు ఆంధ్ర రాష్ట్ర నుంచి అంతర్ రాష్ట్ర ముఠా ఒక డిసియం వాహనంలో గంజాయిని తరలిస్తున్నాని తెలపగా నాగార్జున సాగర్/విజయపూరి పోలీసుస్టేషన్ యస్.ఐ సంపత్ మరియు సిబ్బందితో కలిసి ఆంధ్రా తెలంగాణా సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద తనికిలు నిర్వహిస్తుండగా తెల్లవారుజామున ఒక డిసియం వాహనంలో కూరగాయల ట్రేలతో వచ్చింది 2వ పేజీలో...

# ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి

క్షేత్ర స్థాయిలో అర్హులందరికీ పథకాలు అందేలా ఇందిరమ్మ కమిటీలను కూడా వేసేందుకు కాంగ్రెస్ నిర్ణయించింది. ఈలోగా ప్రజాపాలనలో తీసుకున్న ధరఖాస్తులను విచారించి లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోపు పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రజాపాలనపై సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమీక్షా సమావేశం కూడా నిర్వహించారు. పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్నికల కోడ్ వచ్చేలోపు మిగిలిన నాలుగు గ్యారెంటీలు ఎలా అమలు చేయాలనే అంశంపై కాంగ్రెస్ తర్జనభర్జన చేస్తుంది. ముందుగా 100 రోజుల్లోపు ఈ గ్యారెంటీలను అర్హులందరికీ అందజేసేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉండడంతో పథకాల అమలు ఏ విధంగా చేయాలి అనే అంశాలపై మల్లగుల్లాలు పడుతునానరు. ఎన్నికల కోడ్ పేరుతో గ్యారెంటీల అమలు దాటవేస్తే ప్రజల నుండి వ్యతిరేకత వస్తుందేమోనని ఆందోళన చెందుతున్నారు. లోక్‌సభ ఎన్నికలపై ప్రభావం చూపుతుందేమోనని ఆలోచిస్తున్నారు. ఫిబ్రవరి నెలాఖరులో నోటిఫికేషన్ వస్తే నెల పదిహేను రోజుల్లోపు గ్యారెంటీలన్నీ అమలు చేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా రేషన్ కార్డులకు పెద్ద ఎత్తున ధరఖాస్తులు వచ్చాయి. ఏ ప్రభుత్వ పథకాన్ని పొ ందాలన్నా రేషన్ కార్డు అవసరం ఉండడంతో ముందుగా రేషన్ కార్డులు జారీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత ్వం యోచిస్తుంది. సంక్రాంతి నాటికి కొన్ని పథకాలను అమలు చేయాలని ప్రయత్నిస్తుంది. ఆ తరువాత మిగిలిన పథకాలు ఒక్కొక్కటిగా నిర్ణయించిన గడువులోగా పూర్తి చేస్తే బాగుంటుందని, ఇందుకు కావాల్సి న మార్గాలను కాంగ్రెస్ వెతుకుతుంది. ఎన్నికల కోడ్ కూస్తే పథకాల అమలు, ప్రారంభోత్స వాలు, శంఖుస్థాపనలు నిలిచిపోయే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే యుద్ధప్రాతిపదికపై గ్యారెంటీలు అమలు చేయాలని యోచిస్తుంది. ఈ నెల 17లోపు ధరఖాస్తులన్నీ క ంప్యూటరీకరణ చేసి ఆ తరువాత అమలు మార్గదర్శకాలను ఖరారు చేసి అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. ఇది ఇలా ఉండగా లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు కాంగ్రెస్ కోఆర్డినేటర్లను నియమిస్తూ ఎఐసిసి ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ వారి నియామకాలను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నల్లగొండ లోక్‌సభ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్‌గా రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, భువనగిరి కాంరగెస్ కోఆర్డినేటర్‌గా కోమటిరెడ్డి వెంకటరెడ్డిని నియమించారు. కోఆర్డినేటర్ల నియామకంలో రాష్ట్రంలో కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల మూడ్‌లోకి వెళ్లినట్లు స్పష్టమవుతుంది. పిఎసి కమిటీలో కూడా ఇద్దరు మంత్రులతో పాటు మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి కూడా అవకాశం కల్పించిన సంగతి తెలిసిందే. ఇప్పటి నుండే కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేస్తుంది. ఇదిలా ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించి మరో నిర్ణయం తీసుకోబోతుంది. బిఆర్ఎస్ హయాంలో ప్రారంభించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఇందిరమ్మ ఇళ్ల పథకంలోకి మార్చాలని ప్రభుత్వం భావిస్తుంది. రాష్ట్రంలో చాలా చోట్ల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మాణం కాగా మరికొన్ని చోట్ల అసంపూర్తిగా ఉన్నాయి. గత పాలకుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా వేలాది డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిరుపయోగంగా ఉన్నాయి. ప్రస్తుతం ప్రజాపాలనలో ధరఖాస్తులు స్వీకరించినందున ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులందరికీ ఇళ్లు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. కొంత కాలంగా గ్రామాల్లో పేదలు ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. అసంపూర్తిగా ఉన్న ఇళ్లు నిర్మించాలంటే ప్రభుత్వం నిధులు మంజూరు చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే అధికారులు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబందించి నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. పరిశీలించిన అనంతరం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా అర్హులందరికీ ఇళ్లు కేటాయించేందుకు ప్రభుత్వం యోచిస్తుంది. ఏది ఏమైనప్పటికీ గత ప్రభుత్వం ప్రవేశపెట్టి మధ్యలో నిలిచిపోయిన పథకాలను కొనసాగించే విషయంలో ప్రభుత్వం ఆచితూచి అడుగులు వేస్తుంది.

## జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన హరిచందన దాసరి

### కలెక్టర్‌కు స్వాగతం పలికిన ఎస్.పి.,అదనపు కలెక్టర్‌లు,పలు శాఖల జిల్లా అధికారులు,ఉద్యోగులు



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** నల్గొండ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టరేట్ చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్‌కు అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్‌కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. కొత్త కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను ఛాంబర్లో ఎస్.పి. చందన దీప్తి, ఇంచార్జి కలెక్టర్‌గా ఉన్న స్థానికసంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, అదనపు కలెక్టర్(రెవెన్యూ)జె. శ్రీనివాస్, వివిధశాఖల అధికారులు, అర్‌డిఓలు, మున్సి పల్ కమిషనర్‌లు, కలెక్టరేట్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలెక్టర్‌కు పూలబొకేలు అందించి సాదరంగా కలిశారు.

## క్రీడలతో క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం



**చింతలపాలెం జనవరి 8 ప్రభాతవార్త :** క్రీడలతో క్రమశిక్షణ, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని కోదాడ డిఎస్‌పి ప్రకాశ్ యాదవ్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఫ్రెండ్స యూత్ ఆధ్వర ్యంలో యువత నిర్వహిస్తున్న ఇరుతెలుగు రాష్ట్రాల క్రికెట్ టోర్నమెంట్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్ల ్లడుతూ క్రీడలద్వారా క్రమశిక్షణ అలవడుతుందన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్నారు. క్రీడల వల్ల స్నేహబంధం పెరుగుతుందని, శారీరక ధారుడ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడల లో గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని క్రీడాకారులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సైదిరెడ్డి, చింతలపాలెం బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మోర్తాల వెంకటరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్రారెడ్డి, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు రాజశేఖర్‌రెడ్డి, బడే సంజీవరెడ్డి, కోటిరెడ్డి, జానిమియ, ఉదయ్, నరేందర్‌రెడ్డి, వెంకటరెడ్డి, సీతారెడ్డి, ఇంద్రారెడ్డి, ఎం. వెంకటేశ్వర్లు, గులాం హుస్సేన్, మ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ గంజాయి రవాణా చేస్తున్న అంతర్ రాష్ట్ర నిందితుల అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

అట్టి వాహనంను ఆపి తనిఖీ చేయగా అందులో ఉన్న వ్యక్తులు దిగిపారిపోతుండగా పట్టుబడి చేసి వాహనమును తనికి చేయగా అందులు బ్రౌన్ కలర్ టేపు చుట్టి ఉన్నటువంటి 168 పాకెట్లను సుమారు 336 కిలోల గంజాయిని స్వాధీనము చేసుకొని అదుపులోకి తీసుకొని విచారించగ వీరు చెప్పిన వివరాల ప్రకారం మహారాష్ట్రకి చెందిన జ్ఞానోబా అమోల్ ఘోరే, గణపతి బసవరాజ్ సోనాల్, సంగమేశ్వర సదా శివజంగనే, ఖయ్యూమ్ ఇషాకే లమని తెలిపి, జ్ఞానోబా అమోల్ ఘోరే డ్రైవర్‌గా పనిచేసే క్రమంలో నిజామాబాద్ జిల్లాకి చెందిన జయపాల్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. జయపాల్ గంజాయి సరఫరా చేస్తుంటాడు అదే క్రమంలో జ్ఞానోబా అమోల్ ఘోరేకి విజయనగరం నుంచి గంజాయి తీసుకొని మహారాష్ట్రకి తీసుకవెళ్ళి అక్కడ నేను చెప్పిన వ్యక్తికి సరఫరా చేస్తే ఒక లక్ష రూపాయలు ఇస్తా అనగా ఒప్పుకొని జ్ఞానోబా అమోల్ ఘోరే తో పాటు ముగ్గురు వెళ్ళి అక్కడ నుండి లోడ్ చేసుకొని వరంగల్ మీదిగా వెళ్తే పట్టుబడతామని గుంటూర్, మాచర్ల మీదిగావస్తూ పట్టుబడ్డగా, వీరివద్ద నుండి 168 పాకెట్స్ సుమారు 336 గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుతున్నట్లు తెలిపారు.

అక్రమ గంజాయి, మాదకద్రవ్యాలు సరఫరా చేస్తే ఉపేక్షించేది లేదు: జిల్లా యస్.పి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మాదకద్రవ్య



వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉక్కుపాదంతో అణిచివేస్తామని, ఎంతటి వారినైనా ఉపేక్షించము, యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. గంజాయి విక్రయాల గురించిగాని, సేవించే వ్యక్తుల గురించి, ఏ రూపంలోనైనా మాదకద్రవ్యాలను సరఫరా చేసేవారి గురించి మీకు సమాచారం తెలిస్తే, డయల్ 100 ద్వారా లేదా నేరుగా తెలియజేయవచ్చు. సమాచారం ఇచ్చేవారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. మాదకద్రవ్యాల నివారణలో ప్రజలు, పోలీసు వారికి సహకరించి, మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో అందరూ పాలుపంచుకోవాలని కోరారు.

## అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలి




దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**డిండి, జనవరి 8, ప్రభాతవార్త :** డిండి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అందరి కృషి అవసరమని ఎంపిపి మాధవరం సునీత జనార్ధన్‌రావు అన్నారు. సోమవారం రోజున మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ అధ్యక్షత వహించగా దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రైమరీ పాఠశాలలు అన్నీ మూతపడ్డాయి ప్రతి గ్రామానికి ఒక పాఠశాల ఉండే విధంగా ఏర్పాటు చేస్తామని, ప్రతి పాఠశాలలో టీచర్స్ ఉండే విధంగా అపాయింట్ చేస్తాము తప్పనిసరిగా పిహెచ్‌సిలో 108 ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. అంగన్వాడి స్కూల్స్ ప్రభుత్వ బిల్డింగ్లు లేని వాటికి సాంక్షన్ ప్రభుత్వం తప్పకుండా ఇస్తుందన్నారు. రోజువారీగా కిందిస్థాయి గ్రామీణ ప్రాంతాల్లో ఏం జరుగుతుందో మాకు ఎప్పుడు రిపోర్ట్స్ వస్తాయని, ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రతి ఉద్యోగి ప్రజలకు జవాబుదారీ తనంతో పని చేయాలన్నారు. గతంలో అధికారి దగ్గరకు ప్రజలు వెళ్లే పరిస్థితి లేదు ఎప్పుడో ప్రజలు కార్యాలయాల చుట్టూ వచ్చినప్పుడు వాళ్ళని పదేపదే తిప్పుకోకుండా వాళ్ళ పని ఏదైతే అది తక్షణమే చేయాలని అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ఆరు గ్యారెంటీగా దరఖాస్తులు ఇప్పటికే పూర్తి చేసాము వాటిలో రెండు స్కీములు ఇప్పటికే అమలు చేశామని, ఆరు గ్యారెంటీ స్కీం లలో అధికారులు ఎలాంటి దుర్వినియోగానికి పాల్పడకుండా నిజమైన లబ్ధిదారులు పేదలకు అందేలా చర్య తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఇసుకపై పోలీసులు గాని రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు గానీ అవసరం ఎంత మేరకు అనేదాన్ని గ్రహించి వారికి పర్మిషన్ ఇవ్వాలని ఈ సందర్భంగా తెలిపారు. మండల కేంద్రంలో మిషన్ భగీరథ నీరు సరిపడ రావడంలేదని సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న, ఎంపీటీసీ ఏటి రాధిక కృష్ణ సభా దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికీ ఎన్ని సర్వసభ్య సమావేశాల్లో మిషన్ భగీరథ గురించి అడగగా కొత్త ట్యాంకుల గురించి సమాధానం చెబుతున్నారని వారు సభలో వాపోయారు. ప్రతాప్ నగర్ పాఠశాలలో వంట గది నిర్మాణం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ జరుపుల లక్ష్మి తిరుపతి సభా దృష్టికి తీసుకువచ్చారు. రైతులకు డిండి ప్రాజెక్టు నీరు ప్రతాప్ నగర్ రావడం లేదని ఏనెకుంట నుండి ప్రతాప్ నగర్ కు తూమ్ షెటర్ ఏర్పాటు చేయాలని సర్పంచ్ జరుపల లక్ష్మి పలుమార్లు సభా దృష్టికి తీసుకువచ్చానని తెలిపారు. సభలో పలువురు సభ్యులు విద్యుత్ శక్తి ఏఈకి వారి సమస్యలు సభా దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో తాసిల్దార్ తిరుపతయ్య ఎంపీడీవో డానియల్ ఎంపీ ఓ సీఐ సురేష్ ఎస్సై దేరంగుల సైదులు, విద్యుత్ ఏఈ విజయ్‌ప్రకాష్, పిఆర్ఏఈ భానుప్రకాష్, ఎంఈఓ సామ్యానాయక్, అగ్రికల్చర్ ఆఫీసర్ నాగేశ్వర్ ఏపిఎమ్ నాగలీల, ఏపీఓ జయరాజు, అంగన్వాడి సూపర్వైజర్ రేణుక పి హెచ్ సి వైద్యాధికారిని శైలిమ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఓపిఎస్ సాధన కోసం రిలే నిరాహార దీక్షలు

**నల్లగొండ అర్బన్, జనవరి 08, (ప్రభాతవార్త):** రైల్వే శాఖలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులందరికి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నడికుడి నల్లగొండ బ్రాంచ్ ల ఆధ్వర్యంలో ఏఐఆర్ యఫ్ పిలుపు మేరకు నల్లగొండ రైల్వే ఆవరణలో సోమవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ రైల్వే ఉద్యోగ కార్మికులకు పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని అందుకోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని ఆరోపించారు. ప్రైవేటీకరణ విధానాలను అవలంబిస్తూ అంబానీ, ఆదానిలా రైల్వేలను ప్రవేశపెట్టి ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ సెక్రటరీ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల అవలంబిస్తున్న నిరంకుశ విధానాలను మానుకోవాలని వెంటనే పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని కోరారు. కార్మికుల పోరాటాలకు మద్దతు తెలిపారు. ఈ



నిరాహార దీక్షలో సిఐటియు దండంపల్లి సత్తయ్య, సాంబశివరావు, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నల్లగొండ బ్రాంచ్ చైర్మన్ ఎం. రామచంద్రరావు, కార్యదర్శి కె.వెంకటేష్, ట్రెజరర్ సిహెచ్ ఐలేని నడికుడి బ్రాంచ్ కార్యదర్శి వివిఎస్ సాయికుమార్, అసిస్టెంట్ సెక్రటరీ కె. ప్రసాద్, వైస్ చైర్మన్ అబ్రహం, కోశాధికారి ఎం. శివప్రసాద్, ఆర్.స్వామిరావు, కె.భిక్షపతి, వివిధ విభాగాలను ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

## ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షింతల పంపిణీ

**చింతపల్లి, (ప్రభాతవార్త) :**



చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామ పరిధిలో గట్రాన్‌పాలెంలో అయోధ్య రాముని అక్షింతలు పూజలు చేసి అయోధ్య రామాలయం నుండి వచ్చిన అక్షింతలను ఆ గ్రామంలో హైందవ సోదరులు ప్రతి ఇంటికి అందజేస్తూ, ఈ నెల 22వ తేదీన అయోధ్యలోని రామ మందిరంలో శ్రీరాముల వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరగనుందని, ఆ రోజున సాయంత్రం ప్రజలు ప్రతి ఇంటి ముంగిట ఐదు దీపాలు వెలిగించి అక్షింతలను తలపై వేసుకోవాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బైకని రాములు, ఎస్ వెంకటయ్య, ఉప్పర మోని కిరణ్, కొండల చారి, బైకని హనుమంతు, కిరణ్‌రెడ్డి, ఎన్.కృష్ణారెడ్డి, ఆంజనేయులు, శేఖర్‌రెడ్డి, శ్రీశైలం, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దాడిచేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోండి

### -నాపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదు
### -సర్పంచ్ మాచర్ల యాదగిరి

**చింతపల్లి, (ప్రభాతవార్త) :** చింతపల్లి గ్రామానికి చెందిన ధన్‌రాజ్‌పై నాపై అసత్య ఆరోపణలు చేసి నన్ను అబాసుపాలు చేయాలనుకోవడం మూర్ఖత్వం అని కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధికార ప్రతినిధి, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నా వల్ల ధన్‌రాజ్‌కు ప్రాణహాని ఉందని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. నా వల్ల అతనికే కాదు కనీసం చీమకు కూడా హాని తలపెట్టాల్సిన అవసరం తనకు లేదన్నారు. మొన్న జరిగిన దాడి గురించి చింతపల్లి గ్రామంలో అందరికి తెలుసు. అది కేవలం కుటుంబంలో ఉన్న భూమి తగాదాలో ఒక వర్గానికి మద్దతు పలికినాడనే ఉద్దేశ్యంతో జరిగిన దాడి తప్ప నాకు గాని, పార్టీకి గాని ఎలాంటి సంబంధం లేదని పత్రిక ముఖంగా తెలియచేస్తున్నానని



అన్నారు. రాజకీయ కక్ష్య అనేది అసలే లేదన్నారు. నాకు ధనరాజ్ మధ్య ఎలాంటి లావాదేవీలు గాని, భూమి పంచాయతీలు గాని లేవని, అతడితో నాకు రాజకీయ విభేదాలు తప్ప ఎలాంటి కక్షలు లేవన్నారు. అతని పార్టీ అతనిదని, నా పార్టీ నాదని, ఎవరి ఇష్టం వారిదని, కార్యకర్తలను ఉసిగొల్పాల్సిన అవసరం అంతకన్నా లేదని, మాజీ శాసనసభ్యుడు రవీంద్రకుమార్‌తో నాకు ఎప్పుడు సఖ్యత లేదని, అతడితో లాభపడ్డదనడంలో అర్థంలేదని, నా పార్టీ పేరు రవీంద్రన్న పార్టీ వేరు. అనవసర వివాదంలోకి ఒక మంచి వ్యక్తిని లాగడం దురదృష్టకరమన్నారు. అతడిని తప్పు దోవ పట్టించడం భావ్యం కాదని, ధన్‌రాజ్‌పై దాడి చేసిన వారిని చట్టప్రకారం విచారించి చర్యలు తీసుకోవడం మాత్రం సమంజసమని అన్నారు.

## సీఎస్‌సీ కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభం

**హాలియా, (ప్రభాతవార్త). జనవరి 8:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొత్తపల్లి నందు సీఎస్‌సీ కామన్ సర్వీస్ సెంటర్‌ను సంఘం ప్రెసిడెంట్ అర్.మధుసూదన్‌రెడ్డి సోమ వారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కామన్ సర్వీస్ 20 సెంటర్ల ద్వారా 300 రకాల సేవలను ప్రజలకు అందు బాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. వీటిలో ఆధార్, ఫాన్, రైల్వే బుకింగ్, బ్యాంకింగ్, భీమా, హెల్త్ తదితర సర్వీసులను ఇవ్వనున్నట్లు పేర్కొ న్నారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ జి.శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు అర్.చినబిక్షం, సత్యనారాయణ, నాగయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ముత్తమ్మ, వెంకటయ్య, ధనలక్షిన, నర్సిరెడ్డి, బ్యాంక్ మేనేజర్ అలివేలు, కార్యదర్శి అర్.సత్యం , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎంపిఎల్ కంపెనీ విస్తరణ పనులు ఆపివేయాలని వినతీ పత్రం

**చిట్యాల, జనవరి 08,(ప్రభాతవార్త):** మండలంలోని వెలిమినేడు గ్రామ సర్వే నెంబర్ 295,299,300లో గల 32 ఎకరాల విస్తీర్ణంలో ఎంపిఎల్ స్పాంజ్ ఐరన్ కంపెనీ విస్తరణలో భాగంగా ఈనెల 19న ప్రజాభిప్రాయ సేకరణను ప్రకటించారని, ఇట్టి విస్తీర్ణ పనులను నిలిపి వేయాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ దశరథకు వినతి పత్రం అందజేశారు. కంపెనీ ఉత్పత్తి ప్రస్తుతం ఉన్న 60000 టిపిఏ నుండి లక్ష ఇరవై ఆరు వేల టిపిఏ వరకు 412కోట్లతో ప్రాజెక్టు పెట్టడం వల్ల వెలిమినేడు గ్రామంతో పాటు చుట్టుప్రక్కల 10 గ్రామాల ప్రజలు దుమ్ము ధూళి, వాయు కాలుష్యం, జల కాలుష్యం జరుగుతుందని వినతిపత్రం ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బైకాని నాగరాజ్ యాదవ్, నల్లగంటి నరసింహారెడ్డి, దుర్గం లింగస్వామి, వడ్డేపల్లి చింటూ బైకాని



స్వామి ఏర్పుల శ్రీశైలం, పెంబల మల్లేష్, పెద్దాపురం శ్రీశైలం, దేశబోయిన వెంకటేష్, ఏర్పుల వంశీ,దోటి అంజయ్యలు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి బచ్చుపల్లి ఆర్థికసహాయం

**నకిరేకల్,జనవరి 8,(ప్రభాతవార్త)**



బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధితునికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్‌రావు. ఇందు కు సంబం ధించి మండలంలోని మంగలపల్లి గ్రామానికి చెందిన దోరేపల్లి శ్రవణ్ ఇటివలే కూలిపనికి వెళ్లగా ప్రమాదవశాత్తు కాలుకు గొడ్డలి తగిలి సర్జరీ కావడంతో, తక్షణ ఖర్చుల నిమిత్తం 10,000 ఆర్థిక సహా యం అందించి,తన ఆరోగ్యా నికి సంబం ధించి ఇంక ఎమన్న ఖర్చులు వున్న ఆదుకుంటానని భరోసాను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గుండాల సోమయ్యగౌడ్, బిఆర్ఆర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

GENERAL PUBLIC is hereby informed that my client **Kosanam Venkat Reddy, S/o. K. Ram Reddy,** R/o. H.No. 4-9-754/2, Lecturers Colony, Hayathnagar, Ranga Reddy District, had entered into an Agreement of Sale with Smt. Vandana Dhariwal, W/o. Shalibhadra, R/o. Flat No. B-601, Palm Residency, Sai Nagar, Raipur, Chhattisgarh, to purchase the Plot No.682, admeasuring 266.66 Sq.Yards, in Sy.No.19, situated at Tooopranpet Village, Choutuppal Mandal, Yadadri Bhongir District, bounded by **NORTH:** Plot No.681, **SOUTH:** Plot No.683, **EAST:** Layout Road and **WEST:** Plot No.685 and had paid substantial amount as advance. If any individual/institution/bank has any claim, right or objection over the said Plot is requested to contact me within 7 days with documentary proof. If no objection is received within 7 days my client will proceed further and get the said Plot registered by the owner, and claims raised thereafter will not be entertained.

**M/s. HEMANTH PRAVEEN KUMAR**
**Advocate & Associates,**
Plot No.71,
Raghavendra Nagar,
Hayathnagar, Hyderabad.
**Ph: 93964 89059/98492 84727**

## మూడవ కాంప్లెక్స్ సమావేశం

**పెద్దవూర, జనవరి 8 (ప్రభాతవార్త):**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దవూర కాంప్లెక్స్ సమావేశానికి మండల విద్యాధికారి బాలునాయక్ పాల్గొన్నారు. ఉమ్మడి కాంప్లెక్స్‌లు పెద్దవూర, చలకుర్తి, నాగార్జునసాగర్, వెలమగూడెం, పులిచర్ల మొదటి రోజు 50శాతం ఉపాధ్యాయులతో సమావేశంలో పాల్గొన్న మండల నోడల్ అధికారి శేషు, కాంప్లెక్ ప్రధానోపాధ్యయుల తరి రాము,చలకుర్తి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రూప్సీ, ఆర్పీలు దుర్గప్రసాద్,నరేందర్, సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్‌లో అయోధ్య రాముని అక్షింతల పంపిణీ

**నాగార్జునసాగర్, జనవరి 08, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో అయోధ్య రాముని అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం రామభక్తుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ టైప్ కాలనీ, బి టైప్ కాలనీలకు రాములోరి అక్షింతలు పంపిణీ చేయడం జరిగింది. మిగిలిన కాలనీలకు రేపు పంపిణీ చేయడం జరుగుతుందని రామభక్తులు తెలిపారు. ఈకార్యక్రమంలో రాములు,శ్రీను, మల్లికార్జునరావు, రాజు, నాగ రాజు, నరేష్, చేతన్, గోపి, వివేక్‌వర్ధన్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉండాలి

**మునగాల, జనవరి 8 (ప్రభాతవార్త)**

ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉండడంతో పాటు హిందూ ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాలని అయోధ్య రామ మందిర నిర్మాణ కమిటీ మెంబర్, శ్రీ కోటిలింగ మహా శైవ క్షేత్ర పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శివ స్వామి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని ఇందిర అనాధ వృద్ధాశ్రమాన్ని సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ హితం కోసం సనాతన ధర్మం కోసం పాటుపడాలన్నారు. సామాజిక కార్యకర్త వేమూరి సత్య నారాయణ, రమాదేవి దంపతులు, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ దంపతులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి సన్మానించారు. అన్యాక్రాంతం అయిన దేవాలయ భూములు దేవాలయాలకే చెందేలా చూడాలని వేమూరి సత్యనారాయణ కోరగా అన్యాక్రాంతమైన దేవాలయ భూములు దేవాలయాలకే చెందేలా ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో న్యాయనిపుణులత రిటైర్డ్ జడ్జిలతో సీనియర్ న్యాయవాదులు 12 మందితో ఒక కమిటీ వేశామని త్వరలో తెలంగాణలో కూడా ఆజాద్ హింద్ బోర్డుతో ఒక కమిటీవేసి ముఖ్యమంత్రి, దేవదాయశాఖ మంత్రికి వినతిపత్రాలు అందించి దేవాలయ భూములు దేవాలయాలకే చెందేలా కృషి చేస్తామన్నారు. మండల ప్రజల సుఖసంతోషాల కోసం త్వరలో ఆశ్రమంలో తన ఆశ్రమం నుండి వేదపండితులతో మహా మృత్యుంజయ హోమం నిర్వహిస్తామని తెలిపారు. ఎక్కడ హిందూ ధర్మం గాడి తప్పుతుందో అక్కడ తమ పోరాటం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి వెంకటనర్సయ్య, ఇదుకుళ్ళ చెన్నకేశవరావు, ఎడాలి శ్రీనివాసరావు, రవి, నరేష్, ఆశ్రమ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి, అరుణ, పందిరి నాగిరెడ్డి, వెంకట్రావ్, వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.






## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**అనంతగిరి, జనవరి 8 (ప్రభాతవార్త)**



మండల పరిధిలోని సన ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్‌పి మేక నాగేశ్వర రావు, కోదాడ రూరల్ సిఐ రామకృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ నేరాలు, సోషల్ మీడియా, డ్రగ్స్, మత్తు మందులు, గంజాయి నిషేదంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మహిళలు, పిల్లల భద్రత గురించి పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, టోల్‌ఫ్రీ నెంబర్, సెల్‌ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి, షీ టీమ్స్, మహిళల భద్రత, పిల్లలపై సోషల్ మీడియా ప్రభావం, చెడు వ్యసనాల గురించి పోలీస్ కళా బృందాల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ అనిల్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ అజయ్‌కుమార్, కుంభం శ్రీను, ప్రతాప్‌రెడ్డి, రవీంద్రనాథ్, ఉపాధ్యాయులు, కళాబృందం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదర్శ కమ్యూనిస్టు బహుదొడ్డి రామారావు

**మునగాల, జనవరి 8 (ప్రభాతవార్త)**



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, ఉమ్మడి హుజూర్‌నగర్ డివిజన్ రైతు సంఘం అధ్యక్షుడు, సింగిల్‌విండో చైర్మన్, కొక్కిరేణి గ్రామ సర్పంచ్‌గా సుదీర్ఘకాలం సేవలందించి కమ్యూనిస్టు విలువల కోసం కడవరకు పనిచేసిన ఆదర్శ కమ్యూనిస్టు బహుదొడ్డి రామారావు అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం కొక్కిరేణి గ్రామంలో బహుదొడ్డి రామారావు 20వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామారావు విద్యార్థి దశ నుండే కమ్యూనిస్టు రాజకీయాలకు ఆకర్షితుడై ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ముఖ్యపాత్ర పోషించారన్నారు. మునగాల పరగణాలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో, జమిందారీ వ్యతిరేక పోరాటం, బ్రిటీష్ వ్యతిరేక పోరాటంలోనూ పోరాడా రన్నారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా అధ్యక్షుడు ముల్కలపల్లి రాములు, దేవరం వెంకటరెడ్డి, చందా చంద్రయ్య, మిట్టగణుపుల ముత్యాలు, వట్టెపు సైదులు, నందిగామ సైదులు, రేఖ లింగయ్య, రావులపెంట వెంకన్న, నిడిగొండ శంభయ్య, ఇంటూరు హుస్సేన్, ముల్కలపల్లి నాగరాజు, మామిడి గురుమూర్తి, కామళ్ల అరుణ, నందిగామ జాని, ఝాన్సీ, కత్తి ఉమ తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే

**అనంతగిరి, జనవరి 8 (ప్రభాతవార్త)**

మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయా లన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటిని తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కారానికి కృషి చేయడంతో పాటు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారం తో నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. రానున్న సమావేశాల్లో పెండింగ్‌లో ఉన్న మౌలిక సమస్యలన్నింటిని పరిష్కరించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్యేను ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## 49వ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా జూనియర్ జట్ల ఎంపిక

**కోదాడ రూరల్, జనవరి 8 (ప్రభాతవార్త)**

ఈ నెల 11 నుండి 14వ తేదీ వరకు సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో జరగబోయే 49వ జూనియర్ కబడ్డీ పోటీలకు సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన ఉదయం 10 గంటల స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా బాల బాలికల జట్ల ఎంపిక చేయనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరామచంద్రగౌడ్, నామా నర్సింహారావులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు 20 సంవత్సరాల్లోపు వయస్సు కలిగి ఉండాలని, బాలురు 70 కెజీలు, బాలికలు 69కెజీల్లోపు బరువు కలిగి ఉండాలని, వారితో పాటు ఆధార్ కార్డు జీరాక్స్ వెంట తెచ్చుకోవాలన్నారు.

## ఇంటింటికి అక్షింతల పంపిణీ

**కోదాడ రూరల్, జనవరి 8 (ప్రభాతవార్త)**



అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక గుంటి రఘునాధస్వామి దేవాలయంలో అయోధ్య రామమందిరం నుండి పూజిత అక్షింతల పూజా కార్యక్రమం, నయానగర్‌లో గడప గడపకు అక్షింతల పంపిణీని నిర్వహించారు. ఈ నెల 22న అయోధ్యలో బాల రాముడు ప్రాణ ప్రతిష్ట అనంతరం ప్రతి ఇంట్లో మధ్యాహ్నం 12:29 గంటలకు ఐదు దీపాలు వెలిగించి అక్షింతలను తలపై వేసుకోవాలన ఆనరు. ఈ కార్యక్రమంలో గుడుగుంట్ల రంగయ్య, దండాల సీతారాంరెడ్డి, డాక్టర్ రంగాచార్యులు, బొలిశెట్టి కృష్ణయ్య, నూనె సులోచన, పబ్బ గీతాదేవి, కె. వాసవి, పుష్పావతి, సుహాసిని, అన్నపూర్ణ, పాపారాణి, వాణి, అన్నపూర్ణ, ఝాన్సీ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**నడిగూడెం, జనవరి 8 (ప్రభాతవార్త)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 2024 సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను సోమవారం నడిగూడెంలో ఆవిష్కరించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ సుబ్రహ్మణ్యం ఆవిష్క రించి మాట్లాడారు. డైరీ, క్యాలెండర్‌లను సద్వినియమోగం చేసుకోవాలని కోరారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల శాఖ గౌరవ అధ్యక్షులు బండారు నాగేశ్వరరావు, అధ్యక్షుడు ఎండి ఖలీల్ అహ్మద్, కార్యదర్శి అంజయ్య, కోశాధికారి ఇబ్రహీం, అసోసియేట్ అధ్యక్షుడు అప్పారెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి, హరీష్, అనురాగ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ బహుకరణ

**కోదాడ రూరల్, జనవరి 8 (ప్రభాతవార్త)**



వాసవి యూత్ క్లబ్ కోదాడ వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బండారు పద్మ సాంబశివరావు మనవరాలు చార్వి ఉదంతిక సహకారంతో సోమవారం ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్‌నరు బహుకరించారు. హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ దశరథకు కాన్సన్ట్రేటర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పబ్బతి వేణుమాధవ్, పబ్బ గీత, చల్లా విజయ్, చల్లా లక్ష్మీనర్సయ్య, బెలిదె భరత్, బండారు శ్రీనివాసరావు, బండారు రంగారావు, హరిప్రసాద్, వెంపటి మధు, రాయపూడి వెంకటనారాయణ, వంగవేటి ప్రశాంత్, క్లబ్ సభ్యులు బండారు జయకృష్ణ, సాయి కుటుంబ సభ్యులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధీచౌక్‌లో డ్రైనేజీని శుభ్రపరిచిన మున్సిపల్ సిబ్బంది

## ' వార్తకు ' స్పందన

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపల్ పరిధిలోని గాంధీచౌక్‌లోని డ్రైనేజీలో చెత్తాచెదారం పేరుకపోయి మురుగునీరు నిల్వ ఉండటంతో దర్గంధం వెదజల్లుతుందని 'వార్త' పత్రికలో వార్తాకథనం వచ్చిన వెంటనే ఉన్సిపల్ కమీషనర్ గుట్టల మల్లికార్జున స్వామి స్పందించి మున్సిపల్ సిబ్బందితో డ్రైనేజీని శుభ్రం చేయించారు. సోమవారం 'వార్త' పత్రిలో గాంధీవిగ్రహం పక్కన ఉన్న డ్రైనేజీని శుభ్రపర్చటానికి వీలులేకుండా దానిపైన సిమెంటు బిల్లలు వేసి స్లాబ్ మాదిరిగా చేయటంతో డ్రైనేజీ నీరు నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతుంది. దీనితో ఈ ప్రాంతంలో దుర్గంధం వెదజల్లుతుందని వచ్చిన కథనానికి వెంటనే స్పందించి కమీషనర్ డ్రైనేజీని శుభ్రం చేయించారు. కాగా డ్రైనేజీపైన ఉన్న స్లాబ్‌బండల తోనే చెత్తాచెదారం ప్రతిరోజు పేరుకపోతుందని బండల కింద కూడ శుభ్రం చేయాలని ఈ ప్రాంత వాసులు కమీషనర్‌ను కోరుతున్నారు.



# రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల అర్జీదారులు,

**డబుల్ ఇండ్ల పంపిణీ అవకతవకలపై..**

**రెవెన్యూ కార్యాలయం ముట్టడి**

**తహసీల్దార్ చాంబర్‌లో అర్జీదారుల బైఠాయింపు**

**పంపిణీ జరిగిన డబుల్ ఇండ్లపై రీ సర్వే చేయాలని డిమాండ్**

**ఆరు గంటల పాటు కొనసాగిన ఆందోళన**

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీలో జరిగిన అవకతవకలపై సమగ్ర సర్వే నిర్వహించి అర్హులకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీదారులు సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడించారు. తహసీల్దార్ చాంబర్‌లో మహిళలు బైఠాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనర్హులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించి అర్హులకు అన్యాయం చేశారని అర్జీదారులు తహసీల్దార్ తీరుపై మండిపడ్డారు. మంత్రి కెటిఆర్ పంపిణీ చేసిన మరుసటి రోజు నుండి డబుల్ బెడ్‌రూం ఇండ్లు అనర్హులకు కేటాయించారని ఆందోళనలు నిర్వహిస్తున్న ఎందుకు స్పందించడంలేదని పలువురు అర్జీదారులు తహసీల్దార్‌ను నిలదీశారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీలో తనకేమి సంబంధం లేదు అంతా తహసీల్దార్‌కే తెలుసని సర్పంచ్ చెబుతున్నారని అర్హులకు మీరే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్లు, భూములు ఉన్నవారికి ఇండ్లు కేటాయించారని అధికారులు తమ వెంబడి వస్తే అనర్హులు ఎవ్వరో నిరూపిస్తామని పలువురు అర్జీదారులు తహసీల్దార్ ఎదుట వాపోయారు. ఇండ్ల కేటాయింపులో పెద్ద ఎత్తున డబ్బులు తీసుకుని అనర్హులకు ఇండ్లు కేటాయించారని ఆరోపించారు. ఇల్లు ఇపిస్తానని చెప్పి ఒక వ్యక్తి తన వద్ద



లక్ష రూపాయలు తీసుకున్నారని మహిళ తహసీల్దార్ సమక్షంలో బహటంగా ఆరోపించారు. బీసీ కాలనీలో పంపిణీ చేసిన ఇండ్లు పోను, పంపిణీ చేయాల్సిన 38 ఇండ్లు నాల్గు రోజుల్లో అర్హులకు కేటాయిస్తామని తహసీల్దార్ వివరించగా పంపిణీ చేసిన మొత్తం డబుల్ బెడ్‌రూం ఇండ్లపై రీ సర్వే చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు ఇక్కడి నుండి వెళ్లేది లేదని తహసీల్దార్ చాంబర్‌లో అర్జీదారులు భీష్మించి బైఠాయించారు. అనంతరం రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. దాదాపు ఆరు గంటల పాటు ఆందోళన కొనసాగించారు. రీ సర్వేపై ఉన్నతాధికారులు హామి ఇచ్చే వరకు అందోళన విరమించేది లేదని అర్జీదారులు తేల్చిచేప్పారు. మండల కేంద్రంలో నెలకొన్న సమస్య తీవ్రతను తహసీల్దార్ ఫోన్ ద్వారా ఆర్డీవో దృష్టికి తీసుకేళ్లారు కార్యక్రమంలో బీఎల్‌టీయు జిల్లా అధ్యక్షులు ముద్రకోళ్ల అంజనేయులుతో పాటు పలువురు అర్జీదారులు పాల్గొన్నారు.

# ఆలేరు మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం నోటీసు

*ఆలేరు జనవరి 8, ప్రభాతవార్త ::*



ఆలేరు మున్సిపల్ చైర్మన్‌పై వస్పరి శంకరయ్యపై అవిశ్వాఆసనికి కౌన్సిలర్‌లు సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతు జెండాగేకు అవిశ్వాస తీర్మానం నోటీసులు అందజేశారు. గత సంవత్సరం జనవరిలో 12 మంది కౌన్సిలర్‌లకు గాను 11 మంది అవిశ్వాసం తీర్మానం నోటీసులపై సంతకాలు చేసి సమావేశం జరపాలని కోరారు. చైర్మన్ వస్పరి శంకరయ్య కోర్టుకు వెళ్ళడం అవిశ్వాసం వీగిపోయిందని, మళ్ళీ 9 మంది కౌన్సిలర్‌లు అవిశ్వాసం తీర్మానంలో సంతకాలు చేసి సోమవారం జిల్లా కలెక్టర్‌కు నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్‌లు మాట్లాడుతూ .. మున్సిపల్ చైర్మన్ అభివృద్ధిని విస్మరించి మాజీ ఎమ్మెల్యే అండదండలతో అనేక అరాచకాలు చేశారని తెలిపారు. భూ కబ్జాలకు పాల్పడి ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి ఒంటెద్దు పోకడలతో ఆలేరు పట్టణాన్ని వెనుకంజలోకి నెట్టారనాన్నరు. నోటీసు అందజేసిన వారిలో సంగు భూపతి, రాములు, శ్రీకాంత్, ఎం.సునీత, సమంతరెడ్డి, రమణారెడ్డిలు ఉన్నారు.

# యాదగిరీషుడిని సేవలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదగిరి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని సోమవారం రాత్రి మునుగోడు శాసనసభ్యుడు రాజగోపాల్‌రెడ్డి దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకస్వాములు వేదాశీర్వచనం అందజేయగా అధికారులు శాలువాతో సత్కరించి శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ .. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజలందరూ సంతోషంగా ఉంటారని స్వామి వారిని కోరుకున్నానని అన్నారు.



# శబరిమలకు తరలిన అయ్యప్పస్వాములు

*నకిరేకల్,జనవరి 8,ప్రభాతవార్త*



నకిరేకల్ నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గల పన్నాల గూడెంలో పెద్ద చెరువు పక్కన శ్రీశ్రీశ్రీ దేవాలయంలో సోమవారం అయ్యప్ప స్వామి మాలధరణ ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్ప స్వామి సన్నిధిలో ఉదయం 4:30కు గణేష్ హోమం, ఆరు గంటలకు అభిషేకాలు, అష్టోత్తరాలు ఇరుముడి కార్యక్రమం తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 18 మంది స్వాములు ఇరుముడి కట్టుకొని శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమాన్ని గురుస్వాములు గోపిశెట్టి గిరి స్వామి, శేషరాజుపల్లి వీరస్వామి ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో శివరామకృష్ణ స్వామి, కొండ పాండు, కందుకూరు ధర్మేశ్వర స్వామి, బి.శంకర్ స్వామి, దినేష్‌స్వామి, గోపిశెట్టి మణికంఠ స్వామి, శ్రీను స్వామి, యశ్వంత్ స్వామి, అశ్వద్ధా యశ్వంత్ స్వామి మరియు బంధువులు మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ముదిరాజ్ మహాసభ కాలమానిని ఆవిష్కరణ

*చిట్యాల రూరల్, జనవరి 08,ప్రభాతవార్త:*



తెలంగాణ ముదిరాజ్ మహాసభ చిట్యాల మండల అధ్యక్షుడు బుంగపట్ల తిమ్మయ్య ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి గుడిసె యాదయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 ఆంగ్ల నూతన సంవత్సర కాలమానిని సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నకిరేకల్‌లోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పరబోయిన స్వామి ముదిరాజ్, నక్క రాంబానేశ్, పందిరి శ్రీనివాస్, సాదుల నర్సయ్య, జిల్లా అధ్యక్షుడు కనుకు వెంకట నారాయణ, జిల్లా కార్యదర్శి నూతి వెంకటేశం, గుండెబోయిన దశరథ, వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులు, సంఘం నాయకులు కోగూరు సత్యం, నూతి రామలింగం, నీలం లింగస్వామి, వెలుగు శ్రీను, ఉప్పర బోయిన స్వామి, బోయ నర్సింహ, బైరగోని భిక్షం, గుండెబోయిన మహేష్, మోర సత్తయ్య, అన్నెబోయిన వెంకటేశం, మామిళ్ళ వెంక టయ్య, ఆకుల వెంకన్న, మామిళ్ళ శంకరయ్య, వెలుగు మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్‌పై ఆరోగ్య జాగ్రత్తలు

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*

సింగరేణి ఆర్జీ 1 ఆరోగ్య అధికారి డాక్టర్ కె.పద్మ ఓసిపి 3 కృషి భవన్ ఉద్యోగులకు కోవిడ్‌పై ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. కోవిడ్ రాకుండా ముందుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారం, సాధారణ వ్యాయామం, పని ప్రదేశంలో పని చేసేటప్పుడు శానిటైజర్ తీసుకెళ్లాలని, ఏవైనా లక్షణాలు ఉంటే పరీక్షకు వెళ్లాలని, కోవిడ్ వచ్చినట్లయితే టూత్ బ్రష్‌ను ఉపయోగించవద్దని, కోవిడ్ సమయంలో ఉప్పు నీరు, అవిరితో సరైన మౌఇత్ వాష్ అవసరమని, మాస్క్ ఉపయోగించడం ద్వారా మిమ్మల్ని కోవిడ్ నుంచి కాపాడుకోవచ్చని తెలిపారు. ఏవైనా ఇబ్బందులువ వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో గని మెనేజర్ డి.రమేష్, సురేందర్, సంక్షేమాధికారి షిఫ్ట్ ఇన్‌ఛార్జి రాజన్న, ఓసిపి 3 ఉద్యోగులున్నారు

# ముగిసిన పాదయాత్ర...మొక్కు తీర్చుకున్న జేపిసి నాయకులు

*నార్కట్‌పల్లి, జనవరి 8 ప్రభాతవార్త*

రాష్ట్రంలో నిర్వహించిన సార్వత్రిక ఎన్నికలలో నిరంకుశ పాలన అంత మొంది ప్రజాపాలన వచ్చినందుకు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన వచ్చినందుకు భారీ మెజార్టీతో నల్లగొండ, మునుగోడు, నకిరేకల్ నియోజక వర్గాలలో కోమటిరెడ్డి సోదరులు, వేముల వీరేశంలు గెలుపొందినందుకుగాను ఉస్మానియా యునివర్సిటీ నుండి చెర్వుగట్టు వరకు ఓయు జేపిసి -టిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్ర సోమవారం ముగిసింది.జేపిసి వైస్ చైర్మన్ నోముల శేషు మరియు వారి బృందం సోమవారం చెర్వుగట్టుకు చేరి పాదయాత్ర ముగించుకుని ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మెక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా నోముల శేషు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఏవిధంగానైతే నిరంకుశ పాలనను గద్దె దించి కాంగ్రెస్ ప్రజాపాలనకు తెలంగాణ ప్రజలు పట్టం కట్టారో అదేవిధంగా రాబోయే పార్లమెంటు మరియు స్థానిక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి



అండగా నిలబడి 17 పార్లమెంటు మరియు స్థానిలను గెలిపించుకోవలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఓయు విద్యార్థి సంఘం నాయకులు వలి గొండ నరసింహ, సతీష్, సైదులు, సందీప్, మురళి, వెంకటేశ్, ఎల్లారెడ్డి, చెర్వుగట్టు గ్రామ నాయకులు వారాల రమేశ్, సతీష్, పరమేశ్ పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా - ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి, జనవరి 8 ప్రభాతవార్త*



మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని , ప్రజలు అధికారుల సమన్వయంతో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడానికి అన్ని విధాలుగా నిధులు మంజూరయ్యేలా ప్రయత్నిస్తానని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.సోమవారం మండలంలోని చిన్న తుమ్మల గూడెం గ్రామంలో రూ.5లక్షల వ్యయంతో , అవులోని గూడెంలో రూ.5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు.కార్యక్రమంలో ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, సర్పంచ్ రాజు, మండల పార్టీ అధ్యక్షుడు బతుత్ల ఉషయ్య, ఎంపిటిసి ఉంద్ర భాగ్యమ్మ లింగారెడ్డి, మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, సట్టు సత్తయ్య, బింగి కొండయ్య, పుల్లెంల అచ్చాలు, జెనిగె కనకయ్య, గాయం శ్యాం సుందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, గడ్డం పశుపతి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో శ్రీ రాముని అక్షితల పంపిణీ

*నార్కట్‌పల్లి, జనవరి 8 ప్రభాతవార్త*

అయోధ్య బాల రాముని పాద స్పర్శిత అక్షితలను సోమవారం మండలం లోని మాంద్ర గ్రామంలో ఇంటింటికీ అందజేశారు.గ్రామంలోపి రామభక్త హనుమ బృందం మరియు కర సేవకుల ఆధ్వర్యంలో ఉదయం 6 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అక్షింతలు, ఆహ్వానపత్రిక, రామ మందిర చిత్ర పటాన్ని గ్రామంలోని ప్రతి గడపకు అందజేశారు.అంతకు ముందు గ్రామాంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యులు కలశ పూజ, దక్షా కంకణం కట్టి శ్రీరామ భజన కీర్తనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ ప్రతి గడపకు అక్షింతలను అందజేశారు. కార్యక్రమంలో మల్లెబోయిన నర్సింహ్మా, రమేశ్, వార్డు సభ్యులు ప్రజా ్ణపురం లింగస్వామి, తరాల శ్రీను, మల్లెబోయిన రామలింగం, తరాల చిన్న, జెరిపోతుల శ్రీనివాస్, వనం



లింగస్వామి, డా॥యాళ్ళ యాదగిరి, మిర్యాల కృష్ణారెడ్డి, మేడి ధనుంజయ, గణేష్, శ్రీను, ఈపూరి నాగయ్య, కోసం శ్రీనువాస్ భక్తులు , మహిళలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

*నార్కట్‌పల్లి, జనవరి 8 ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకుంటూ జాగ్రత్తగా ఉండా లని, మారుతున్న వాతావరణం దృష్ట్యా వ్యాధులు ప్రబలకుండా పరిరక్షణ చర్యలు చేపట్టాలని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. సోమవారం మండలంలోని చిన్నతుమ్మలగూడెం గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాంపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడంపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ క్యాంపును ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచు కోవాలని, సరైన టెస్టులు, అవసరమైన మందులు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పది లక్షల ఆరోగ్య శ్రీ పథకాన్ని సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజు, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, ఎంపిటిసి ఉంద్ర భాగ్యమ్మ లింగారెడ్డి, స్థానిక నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్న ధనుర్మాసోత్సవాలు

**నార్కట్‌పల్లి, జనవరి 8 ప్రభాతవార్త:** శ్రీ హరికి ప్రీతికరంగా పాశురాలను పఠించి స్వామిని ప్రసన్నం చేసుకుని కళ్యాణమాడిన గోదాదేవిని స్మరిస్తూ ధనుర్మాసం సందర్భంగా ఆమెను స్తుతించి స్వామి వారి సన్నిధిలో పాశురాలను పఠించే ఉత్సవాలను అన్ని వైష్ణవాలయాల్లో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో ధనుర్మాసోత్సవాల సందర్భంగా ప్రతిరోజు అమ్మవారి అభిషేకములు, పాశురపఠనం, అష్టోత్తర శతనామావళి, సహస్ర నామాలు, కుంకుమార్చనలు, ప్రదక్షిణలు నిర్వహిస్తున్నారు. ఉత్స వాలలో భాగంగా సోమవారం అమ్మవారి ఆరాధన, ప్రదక్షిణలు నిర్వ హించారు. గోవింద నామాలతో స్వామి వారికి మేలుకొలుపులు పలికారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు కారంపూడి కృష్ణమాచారి, బెల్లి దశరథ, పసునూరి పాండురంగయ్య, పసునూరి దయాకర్, రాజేశ్వరి, అచ్చమ్మ, గీత, బిల్లకంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికి అక్షింతల పంపిణీ

*అనంతగిరి, జనవరి 8 ప్రభాతవార్త*



అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా మండలానికి వచ్చిన అక్షింతల పంపిణీని రామభక్తులు సోమవారం నిర్వహించారు. మండల పరిధిలోని ఖానా పురం గ్రామంలో రామభక్తులు ఊరేగింపుగా ఇంటింటికి వెళ్లి అక్షింతలు అందజేశారు. అయోధ్య రామమందిర తీర్థ ట్రస్టు నుండి వచ్చిన అక్షింత లను ఊరేగింపుగా వెళ్తూ అక్షింతలు అందజేశారు. అయోధ్య రామాలయం ప్రాణప్రతిష్ట అనంతరం ప్రతి ఇంట్లో ఐదు దీపాలను వెలిగించి అక్షింతలను తలపై వేసుకోవాలని రామభక్తులు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివారావు, గుడి చైర్మన్ గింజుపల్లి సురేష్, స్థలదాత గ్రంధి రామారావు, రంగారావు, ఆశీర్వాదం కిరణ్, రఘు, వీరయ్య, కృష్ణకుమారి, లక్ష్మయ్య, కిషన్‌రావు, ఆలేటి సాయి, పుల్లయ్య, వెంకటనరాయణ, కనకయ్య, మహిళలు, గ్రామస్తులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

*నడిగూడెం, జనవరి 8 ప్రభాతవార్త*

ఎత్తిపోతల పథకాలలో పనిచేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్య నారాయణ కోరారు. 1996 ను ండి ఎత్తిపోతల పథకాల్లో పనిచేస్తున్న వారిని గత పాలకులు గుర్తించకపోవడంతో నష్టపోయినందున కాంగ్రెస్ ప్రభుత్వం వారి సమస్యను పరిష్కరించాలని కోరారు. జీతాలు సక్రమంగా ఇవ్వక పోయినప్పటికీ లిఫ్ట్ నిర్వహణ భాద్యతలు కొనసాగిస్తున్నారన్నారు. అర్హతను బట్టి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి విన్నవించినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎత్తిపోతల యూనియన్ గౌరవాధ్యక్షుడు పందిరి శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొరట్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# టిపియుఎస్ ఆధ్వర్యంలో 2024 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

*గుర్రంపోడ్, జనవరి 08, ప్రభాతవార్త:*



టిపియుఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో 2024 సంవత్సర క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొప్పోలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి ఎన్.యాదగిరి మండల అధ్యక్షులు నేలంటి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,కోశాధికారి శ్రీధర్‌రెడ్డి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*బీబీనగర్, జనవరి 8 ప్రభాతవార్త*



బీబీనగర్‌కు చెందిన ధరావత్ భాను ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు పివి.శ్యామ్‌సుందర్‌రావు మృతుని కుటుంబాన్ని పరమార్శించారు. తనవంతు సమాయంగా సమకూర్చిన రూ.50 వేల ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, పిట్టల అశోక్, పొట్ట నవీన్, గోరుగంటి శివ తదితరులున్నారు.

## రోడ్డుపనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

డిండి,జనవరి 8,(ప్రభాతవార్త)

రూ.రెండు కోట్ల నలభై లక్షలతో డిండి నుంచి దేవరకొండ వెళ్లే రోడ్డు మార్గం మూడు కిలోమీటర్ల మేర రోడ్డు పనులకు సోమవారం రోజున ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, ఎంపీపీ మాధవరం సునీత, సర్పంచులు సర్పంచి మేకల సాయమ్మ కాశన్న, ఇందిరా భాస్కర్‌రెడ్డి, ఏమిరెడ్డి సుధామణి వెంకటరెడ్డి, జరపుల లక్ష్మి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతినేని యాదగిరిరావు, సర్పంచుల ఫోరం మండల



అధ్యక్షులు దామోదర్‌రావు నల్లవెల్లి కురుమారెడ్డి తూము బుచ్చిరెడ్డి గడ్డమీది సాయి, సూదిని రాజేందర్‌రెడ్డి, మూడవత్ భీముడు, లక్పతినాయక్, రేఖియా నాయక్, వావిల్ల సలయ్య, పోల వెంకటేష్,పొలం లక్ష్మణ్,బల్మూరి సాయి, బాబా రాంసింగ్ పాల్గొన్నారు.

## మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మేడి ఈశ్వరమ్మ

కట్టంగూర్, జనవరి 8, (ప్రభాతవార్త)

కాంగ్రెస్‌పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన మేడి ఈశ్వరమ్మ నియమి తులయ్యారు. ఈమేరకు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగోని మాధవి, జిల్లా ఉపాధ్యక్షురాలు బొడ్డుపల్లి జానకమ్మసైదులు చేతులమీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా మేడి ఈశ్వరమ్మ మాట్లాడుతూ మండలంలో మహిళా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని వెల్లడించారు. అదేవిధంగా తన నియామకానికి కృషిచేసిన జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశానికి,మాజీ జడ్పీటీసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, పిసిసి డెలిగేట్,మాజీ జడ్పీటిసి



సుంకరబోయిన నర్సింహ,మండలపార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు బొడ్డుపల్లి జానకమ్మ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## దివీస్ స్కూల్ బ్యాగుల పంపిణీ

చౌటుప్పల్, జనవరి 8 (ప్రభాతవార్త)



చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం, కాట్రేవు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం దివీస్ యాజమాన్యం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచు ముద్దం సుమిత్ర ప్రారంభించారుతీ సందర్భంగా వైద్య పరీక్షలు చేసిన అనంతరం ఉచితంగా సమకూర్చిన ముందులు, దివీస్ సౌజన్యంతో సమకూర్చిన స్కూల్ బ్యాగులు, సైండిల్స్ ను అందజేశారు. ఈ కార క్రమంలో వార్డు సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, అండాలు, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్ బచ్చు సత్యనారాయణ తదితరులున్నారు.

## గోపాల్ కుటుంబానికి అండగా ఉంటా

నార్కట్‌పల్లి, జనవరి 8 (ప్రభాతవార్త)



ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన గోపలాయిపల్లి గ్రామానికి చెందిన మచ్చ గోపాల్ కుటుంబానికి అండగా ఉంటానని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నట్లు స్థానిక నాయకులు తెలిపారు.సోమవారం ఆయన గోపాల్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి వేముల వీరేశం పంపిన రూ.20,000/- అందజేసి వారికి సంతాపాన్ని తెలిపారు.

## గ్రామీణ వికాస్ బ్యాంకు ఆద్వర్యంలో వికసిత భారత్ సంకల్ప్

బీబీనగర్, జనవరి 8 (ప్రభాతవార్త)

ఢిల్లీ నుంచి గల్లీ వరకు పేద, బలహీన వర్గాల ప్రజలకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రత్యేక పథకాలు, వాటి ఉపయోగాలు కేంద్ర పథకాల ద్వారా లబ్ధి పొందిన వారితో కలిపి సోమవారం బీబీనగర్ పట్టణంలోని పంచాయతీ కార్యాలయం ముందు గ్రామీణ వికాస్ బ్యాంకు, ఇతర ప్రభుత్వ సంస్థల ఆద్వర్యంలో పిఎం మోదీ ప్రారంభించిన వికసిత భారత్ సంకల్ప్ కార్య క్రమాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు పివి.శ్యామ్‌సుందర్‌రావు హాజరై మాట్లాడుతూ మోదీ పేద ప్రజల సంక్షే మానికై అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయ కులు సుర్కంటి జంగారెడ్డి, పిట్టల అశోక్, పొట్ట నవీన్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యే బాలునాయక్‌కు స్వాగతంపలికిన సర్పంచి

డిండి,జనవరి 8,(ప్రభాతవార్త)



దేవరకొండ శాసనసభ్యునిగా ఎన్నికై తొలిసారిగా డిండి మండలకేంద్రానికి విచ్చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌ను డిండి సర్పంచి మేకల సాయమ్మకాశన్న మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు పూలబొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఎమ్మెల్యే బాలునాయక్ డిండి మండలకేంద్రంలో జరిగే మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విషయం విదితమే.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన బీర్ల అయిలయ్య

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద కళ్యాణలక్ష్మి చెక్కులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మండలంలో 54 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, యాదగిరిగుట్ట పట్టణ మున్సిపల్ చైర్మన్ సుధాహేమేందర్‌గౌడ్, జట్పీటీసీ తోటకూరి అనురాధ, బీరయ్య, ఎంపీపీ చీర శ్రీశైలం, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సిటీ బస్సు సర్వీసులను చిట్యాల వరకు పొడగించాలి

చిట్యాల రూరల్, జనవరి 08, (ప్రభాతవార్త:



హైద్రాబాద్ నుండి సిటి బస్సు సర్వీస్‌లను చిట్యాల వరకు పొడిగించాలని కోరుతూ చిట్యాల మండలం వెలిమినేడు మండల సాధన సమితి అధ్యక్షులు పోలగోని శివప్రసాద్ సోమవారం టిఎస్ఆర్‌టిసి ఎండి. విసి. సంజ్జానార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో హైద్రాబాద్ నుండి వెలిమినేడు వరకు ఉన్న నైట్ హాల్ట్ బస్ సర్వీస్‌ను పునరుద్దరించాలని కోరారు. నార్కట్‌పల్లి డిపో బస్సుల సఖ్య పెంచాలని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పినట్లు తెలిపారు.

## మొక్కును తీర్చుకున్న పల్లెపహాడ్ కాంగ్రెస్ నాయకులు

తుర్కపల్లి, (ప్రభాతవార్త :



ఆలేరు ఎమ్మెల్యేగా బీర్ల అయిలయ్య గెలిస్తే అరుణాచలానికి వచ్చి మొక్కు తీర్చుకుంటామని తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ నాయకులు మొక్కు కున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు అరుణాచలానికి వెళ్ళి బీర్ల అయిలయ్య గెలవడంతో మొక్కులు తీర్చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు జాగిల్లపురం సతీష్, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ గురు శ్రీశైలం యాదవ్, నాయకులు సుగ్రీవచారి, ఇంద్ర బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చలాన్‌ల ఆఫర్‌లను సద్వినియోగం చేసుకోండి

యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త :



చలాన్‌లపై ఉన్న డిస్కౌంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ఎస్.లింగయ్య అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ..రాచకొండ కమిషన రేట్ యాదాద్రి ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో గల యాదగిరిగుట్ట, రాజాపేట, తుర్కపల్లి, ఆలేరు, మోటకొండూర్, గుండాల మండలాలకు చెందిన ప్రజలకు వాహనదారులకు ట్రాఫిక్ పోలీసు వారు విధించిన చలాన్‌లపై ప్రభుత్వం స్పెషల్ ఆఫర్ డిస్కౌంట్ ఇవ్వడం జరిగిందని, 2 వీలర్‌పై విధించిన చలాన్‌లను 80 శాతం డిస్కౌంట్, 4 వీలర్స్‌పై విధించిన చలాన్‌లకు 60 శాతం డిస్కౌంట్ ఇట్టి ఆఫర్ ఈ నెల జనవరి 10వ తారీఖు వరకు కలదని, కావున ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సాగు నీరు అందేలా చూడాలని వినతి



**నడిగూడెం, జనవరి 8 ప్రభాతవార్త**

మునగాల మండలం ముకుందాపురం, ఆకుపాముల, నడిగూడెం మండలంలని రామాపురం గ్రామాల్లోని అటవీ భూములన్నింటికి ఎతితపోతల పథకలను ఏర్పాటు చేసి సాగు నీరందేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు సోమవారం హైద్రాబాద్‌లో భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి విన్నవించారు. ఎత్తిపోతల పథకాలతో బీడు భూములకు మహర్ధశ కలుగుతుందన్నారు. అదే విధంగా మంత్రిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి, తెలంగాణ జనసమితి జిల్లా సెక్రటరీ దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రామాపురం కా ంగ్రెస్ నాయకులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా మండలాన్ని అభివృద్ధి చేసుకుందాం

**-ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్య**



**తుర్కపల్లి, ప్రభాతవార్త :** పార్టీలకు అతీతంగా తుర్కపల్లి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మండలంలోని 37 కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మిగతా పెండింగ్‌లో ఉన్న కళ్యాణలక్ష్మి చెక్కులను త్వరలో అందజేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుకున్న 6 గ్యారెంటీలో రెండు గ్యారెంటీలను అమలు పరిచిందని, మరో వారం రోజుల్లో ఆన్‌లైన్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో మాట్లాడినట్లు త్వరలో పెండింగ్‌లో ఉన్న రోడ్డులన్ని మరమ్మత్తు చేస్తామని అన్నారు. అఖిలపక్ష నాయకుల సహాయ సహాకారాలతో మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఎలాంటి సంక్షేమ పథకాలు అయినా సరే ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో పంపిణీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ ధనావత్ బిక్కునాయక్, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, తహసల్దార్ దేశనాయక్, ఎంపీడీవో మానే ఉమాదేవి, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్‌యాదవ్, మోహన్‌బాబునాయక్, కోమటిరెడ్డి సంతోష భాస్కర్‌రెడ్డి, పలుగుల నవీన్‌రెడ్డి, గిద్దె కరుణాకర్, కో.ఆప్షన్ సభ్యుడు రహమత్ షరీఫ్, సర్పంచ్‌లు పడాల వనిత శ్రీనివాస్, పోగుల ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఏలగల రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరిశెట్టి నరసింహులు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్‌నాయక్, మండల ఉపాధ్యక్షుడు బొత్త రాములు, నాయకులు గడ్డమీది నిఖిల్‌గౌడ్, పవన్‌రాజ్, పూలపెల్లి వెంకటేష్‌యాదవ్, పసుల సత్యనారాయణ, సోమల్ల వెంకటేష్; బొల్లారం జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ కోర్టు నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తా



**కోదాడ రూరల్, జనవరి 8 ప్రభాతవార్త**

కోదాడ కోర్టు నూతన భవన నిర్మాణానికి, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మట్లాడారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవబత్తిని నాగార్జున కోదాడలో కోర్టులో నెలకొన్న ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో కోదాడలో నాలుగు కోర్టుల భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేసి పనులు ప్రారంభించే విధంగా కృషి చేసా_నని అదే విధంగా కోర్టులో నెలకొన్న సమస్యలు వీలైనంత తొందరగా పరిష్కరించేందుకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గాలి శ్రీనివాసనాయుడు, కార్యదర్శి సాధు శరత్‌బాబు, సంయుక్త కార్యదర్శి సీతారామరాజు, కోశాధికారి పాషా, పవన్‌కుమార్, కరీం, సీనియర్ న్యాయ వాదులు ఎస్ఆర్‌కె మూర్తి, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మేకల వెంకట్రావ్, సిలివేరు వెంకటేశ్వర్లు, పగడాల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## కోదాడ ఎంపిపి రాజీనామా

మొదటి పేజీ తరువాయి

ఎంపిపిగా ఎన్నికైన కొద్ది కాలం నుండి గత ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు షాడోగా వ్యవహరిస్తూ నియోజకవర్గంలో అక్రమ వ్యాపారాలకు దందాలకు తెరతీసిందని ఆరోపణలు బలంగా వినిపించాయి. సొంత పార్టీ నేతలు కూడా వారి వారి పనుల నిమిత్తం తమ నుండి లంచాలు పుచ్చుకుందని ఆ పార్టీ నేతలే వాపోతున్నారు. ఈ క్రమంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పద్మావతిరెడ్డి విజయం సాధించడంతో టిఆర్ఎస్ ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కోదాడ మండల పరిషత్‌లో 11 మంది ఎంపిటిసిలు ఉండగా ఇద్దరు చనిపోవడంతో ఆ సంఖ్య 9కి చేరింది. 9 మందిలో 8 మంది ఎంపిపిపై అవిశ్వాసం ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎంపిపి కవితరెడ్డి తన పదవికి రాజీనామా చేస్తూ రాజీనామా పత్రాన్ని జడ్పీ సీఈవోకు అందజేశారు.

## బీబీనగర్ ఎయిమ్స్- ఎన్ఐటి వరంగల్ మధ్య అవగాహన ఒప్పందం



**బీబీనగర్, జనవరి 8 ప్రభాతవార్త :** పరిశోధన పురోగతిలో రెండు ప్రతిష్టాత్మక సంస్థల మధ్య విజ్ఞానం వనరులు నైపుణ్యం వంటి అంశాలపై పరస్పరం మార్పిడి అంశాలపై అవగాహన ఇప్పందాన్ని కుదిర్చున్నట్లు బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొ॥డా.వికాస్ బాటియా, ఎన్ఐటి డైరెక్టర్ ప్రొ.బిద్యధర్ సుబుధియాలు తెలిపారు. బీబీనగర్ ఎయిమ్స్-వరంగల్ ఎన్ఐటి సంస్థల ప్రతినిధుల మధ్య సోమవారం బీబీనగర్ ఎయిమ్స్‌లో ఒక పరస్పర అవగాహన సదస్సు నిర్వహించి ఒప్పందాన్ని చేసుకున్నట్లు తెలిపారు. బీబీనగర్ ఎయిమ్స్ వరంగల్ ఎన్ఐటిల మధ్య సామూహిక సామర్థ్యాన్ని ఉపయోగించుకునే లక్ష్యంతో ఈ ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. ఇరు సంస్థల్లో అన్ని రంగాల్లో పరిశోధన అభివృద్ది విద్యా సంబంధించి అత్యాధునిక సౌకర్యాలు కలిగి ఉన్నట్లు తెలిపారు. ఈ ఒప్పందంతో భవిష్యత్తులో సంచలనాత్మక పరిశోధనలు పరివర్తనాత్మక విద్య సమాజానికి అర్ధవంతమైన సహకారం అందించేందుకు దోహదపడుతుందని తెలిపారు.

# రైతుబంధు సాయం..నత్తనడకనే

**-కర్షకులకు తప్పని ఎదురుచూపులు**

**-కనికరం చూపని పాలకులు**




గుండాల,ప్రభాతవార్త : అదును దాటి సీజన్ గడుస్తున్నా రైతు బంధు నిధులు జమకు నోచుకోకపోతుండడంతో నిత్యం బ్యాంకుల చుట్టూ కర్షకులు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. కాగా రైతుబంధు సాయం నత్తకడక సాగుతోంది. ఇప్పటి వరకు కేవలం ఎకరంలోపు రైతులకే ఆలస్యంగా నిధులు జమ అవుతున్నాయి. మిగతా వారికి ఇంకా నిధులు అందకపోవడంతో వాటికోసం ఆశగానే అన్నదాతలు ఎదురు చూస్తున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుబంధు స్థానంలో రైతు భరోసా పేరుతో ఏడాదికి ఎకరాకి రూ.15వేలు పెట్టుబడి సాయంగా అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. కానీ ప్రస్తుతం గతంలో కెసిఆర్ సర్కార్ ఇచ్చిన మాదిరిగానే ఎకరాకు ఏడాదికి రూ.10వేలు చొప్పున పంపిణి ప్రారంబించింది. యాసంగి పెట్టుబడి కింద ఎకరానికి రూ.5వేల చొప్పున రైతులకు ఖాతాలో జమ చేస్తుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 271590 మంది రైతులకు రూ.304.78 కోట్లు జమ చేయాల్సి ఉంది. అయితే, ఇప్పటి వరకు ఎకరాలోపు ఉన్న 76354 మంది రైతులకు బుధవారం నాటికి రూ.18.67 కోట్లు జమ చేసింది. రైతుబంధు సాయం నత్తనడకన సాగుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రోజు తమ సెల్ ఫోన్‌లలో మెసేజ్ చెక్ చేసుకుంటున్నారు. రైతు సాయం జమ కాకపోవడంతో కొంతమంది రైతులు బ్యాంకులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. త్వరగా రైతుబంధు సాయం జమ చేయాలని కోరుతున్నారు. పంట పెట్టుబడి కోసం అప్పులు చేసి యాసంగి పంట సాగు చేసి రైతులు రైతుబంధు సాయం కోసం నిరీక్షిస్తున్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వచ్చే వానాకాలం నుంచి భరోసా కింద ఎకరానికి రూ.15వేల చొప్పున డబ్బులు జమ చేయనున్నట్టు పేర్కొంది. దీనికి సంబంధించిన విధి విధానాలను ఖరారు చేస్తోంది. గత ప్రభుత్వం ఏడాదికి రెండు పంటలకు రూ.10వేలు పట్టుబడి సాయం అందించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అదనంగా మరో రూ.5వేలు కలిపి ఇచ్చేందుకు నిర్ణయించింది. కాగా ప్రస్తుత మాత్రం పాత పద్ధతిలోనే రైతుబంధు సాయం పంపిణీకి కొత్త ప్రభుత్వం పచ్చ జెండా ఊపి వారం రోజులు గడిచిపోతున్న నేటికి ఎకరం దాటిన రైతులకు రైతుబంధు నిధులు బ్యాంకుల్లో జమకు నోచుకోకపోతుండడంతో నిత్యం బ్యాంకుల చుట్టూ పలువురు రైతులు తిరుగుతూనే ఉన్నారు. ఏ రైతుకు ఎన్ని ఎకరాల వరకు ఏరోజు జమ చేస్తున్నారో స్పష్టత ఇచ్చే నాథుడే కరవడంతో బక్క తిక్కన బక్క రైతులు దిక్కుతోచని సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు.ఇదిలా ఉండగా గత ప్రభుత్వ హాయంలో రోజుకు ఎకరాం చొప్పున పెంచుతూ 15 రోజుల్లో రైతు బంధు సాయం నిధులను రైతుల ఖాతాలో జమ జరుగుతుండేది. అది కూడా ఎన్ని ఎకరాలు ఉన్న అంత మొత్తంలో ఎకరానికి రూ.5వేల చొప్పున ప్రభుత్వం రైతు బందులను నిధులను సదరు రైతు ఖాతాలో జమ చేస్తుండేది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ఎకరాల వరకు రైతు బంధు సాయం చేస్తుందో స్పష్టత లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ రైతాంగం తీవ్ర గందరగోళానికి గురవుతుంది. చేతిలో చిల్లి గవ్వ లేక సేద్యానికి కావాల్సిన పెట్టుబడుల కోసం గ్రామాల్లోని వ్యవసాయ రైతాంగం వడ్డీ వ్యాపారాలను ఆశ్రయిస్తున్న సంఘటనలు ఈ ప్రాంతంలో కోకొల్లాలుగా ఉన్నాయి. డిశంబర్ 11న రైతుబంధు సాయం నిధులను రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతున్నట్లు సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన చేసి 25 రోజులు గడిచిపోతున్న ఎకరం లోపు భూములు కలిగిన రైతులకు రైతు బంధు సాయం నిధులు పూర్తిగా జమకు నోచుకోకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు.

# మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

## - గైర్హాజరైన ప్రజాప్రతినిధులు

**హాలియా, ప్రభాతవార్త. జనవరి 8:**

అనుముల మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసమావేశానికి ముగ్గురు సర్పంచ్‌లు మాత్రమే హాజరు కావడంతో మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. వచ్చిన అధికారులు తూ..తూ.. మంత్రంగా ప్రగతి నివేదికలు చదివి ఇనిపించారు. సమస్యలు చర్చకు రాకుండానే గంటలోనే సమావేశా న్ని ముగించారు. సమావేశంలో ఎంపీటీసీ ఉర్లగొండ వెంకటయ్య మాట్లాడుతూ గత 10రోజులుగా పంగవానికుంట గ్రామంలో మీషన్ భగీరథ పథకం కింద రక్షిత మంచినీరు సరఫరా కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మిషన్ భగీరథ అధికార పంకజ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ మంచినీరు అందించడానికి ఏర్పాటు చేసిన మోటార్లు మరమ్మతులకు గురయ్యాయని రమ్మతులు చేయించడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉన్నందున ప్రత్యామ్నాయ మార్గం చూసుకోవాలని తెలిపారు. అనంతరం సభలో ఎంపీపీ సుమతిపురుషోత్తం మాట్లాడుతూ మండల అధికారులు, ప్రజాప్రతినిధులు




సహాయ సహకారాలు అందిస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో లక్ష్మి, వైస్ ఎంపీపీ మాలే అరుణసత్యనారాయణరెడ్డి, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఎంఈవో బాలునాయక్, పంచాయతీ రాజ్ ఏఈ సాయి, సీడీపీవో పద్మావతి, ఏపీఎం కళావతి, అర్‌డబ్ల్యుఎస్ ఏఈనరేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మంత్రాల కవిత

**మాడ్గులపల్లి, జనవరి 8 ప్రభాతవార్త:**



మాడ్గులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగం అధ్యక్షురాలుగా మంత్రాల కవితను నియమించడం జరిగిందని మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాదవి తెలిపారు. సోమవారం ఈ మేరకు మంత్రాల కవితకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మంత్రాల కవిత మాట్లాడుతూ తనపై నమ్మకతో మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు తన నియామకానికి సహకరించిన డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ పుల్లెంల సైదులుతో పాటు నాయకులందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న, వెంకటరెడ్డి మంత్రాల పాల్గొన్నారు.

# విద్యుత్ లైన్ మార్చాలని వినతి

**నడిగూడెం, జనవరి 8 ప్రభాతవార్త**

మండలంలోని కాగిత రామచంద్రాపురం, రత్నవరం గ్రామాల్లో 11 కెవి విద్యుత్ లైన్ నివాస గృహాల మీదుగా ఏర్పాటు చేసినందున లైన్‌ను మార్చాలని కోరుతూ మునగాల ఎడిఇ, స్థానిక ఎఇకి తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. టిడిపి నాయకులు గుండు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నాయకులు ఎస్‌కె జహీర్, పిచ్చయ్య, జహీర్ అలీ, సైదులు తదితరులు వినతిపత్రం అందజేశారు. ఈదురుగాలులు, వర్షాలు వచ్చిన సమయాల్లో విద్యుత్ తీగలు ఒకదానికొకటి రాసుకుని మంటలు వస్తుండడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారన్నారు. పలు సందర్భాల్లో తీగలు తెగిపడినట్లు పేర్కొన్నారు. గతంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోలేదన్నారు. విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నందున లైన్‌లు మార్చి ఇబ్బందులు లేకుండా చూడాలని వారు కోరారు.

# ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం

**మర్రిగూడ, జనవరి 8 ప్రభాతవార్త**

ప్రజాపాలన హామీల అమలు కోసం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల టిడిపి రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి పగడాల లింగయ్య సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు చర్యలు చేపట్టడం అభినందించగ్గ విషయమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని ఆయన కోరారు.

# బోయినపల్లి వినోద్‌కుమార్‌పై ఆరోపణలు అవాస్తవం

## -సహకార సంఘం చైర్మన్ గడ్డం స్వురధర్‌రెడ్డి

**వేములపల్లి, జనవరి 8 ప్రభాతవార్త:**




తెలంగాణ ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యాక్షుడు కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్‌పై కొంతమంది సోషల్ మీడియాలో అసత్యాలను ప్రచారం చేయడాన్ని వేములపల్లి మండలం సల్కునూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గడ్డం స్వురధర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. సోమవారం సల్కునూర్ లోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు వినోద్‌కుమార్ ఎదుగుదలను చూసి ఓర్వలేక ఆయనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. పని కట్టుకుని సోషల్ మీడియాలో బోయినపల్లి వినోద్‌కుమార్ తన అన్న కూతురికి విద్యుత్ శాఖలో ఉద్యోగం ఇప్పించుకుని ఇంట్లో ఉంచి జీతం ఇపి ్పసు_్తన్నారని దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటు అనానరు. వాస్తవానికి బోయినపల్లి వినోద్‌కుమార్‌కి అన్నలే లేరని, వీరి దగ్గర బంధువులలో ఎవరు లేరని బిజెపి, కాంగ్రెస నాయకులు సత్యాలు తెలుసుకోకుండా ఇంకింత జ్ఞానం అనేది లేకుండా అసత్య ప్రచారంచేయడం ఆపాలన్నారు. ఎవడో తెలివి తక్కువ వ్యక్తికి సోషల్ మీడియాలో పెట్టిన పోస్టును పోటీ పడి పదేపదే వైరల్ చేయడం కాంగ్రెస్, బిజెపి నాయకుల దిగ జారుడు తనానికి నిదర్శమని ధ్వజ మెత్తారు. నిరాండ బరుడు, పేదల సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న వినోద్ కుమార్‌పై అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు చెప్పారు. ఇలాంటి దుష్ప్రచారం చేయడంతో సూర్యుడి మీద ఉమ్మేసినట్లే

# తోపుచర్ల ఇంటింటికి అయోధ్య అక్షింతలు పంపిణీ

**మాడ్గులపల్లి, జనవరి 8 ప్రభాతవార్త:**


మండలంలోని తోపుచర్ల గ్రామంలో సోమవారం అయోధ్య రామమందిరం అక్షింతలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ నెల 22వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేతుల మీదుగా అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా అయోధ్య రామమందిరం నుండి వచ్చిన అక్షింతలకు గ్రామస్తులు పూజలు చేసిన అనంతరం డీజే పాటలతో భక్తి పరవశంతో ఊరేగింపుగా ఇంటింటికి పంపిణీ చేశారు. శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకుని ఆరోజు అందరి ఇండ్లలో దీపాలు వెలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గడ్డం లక్ష్మిచంద్రశేఖర్‌రెడ్డి, గున్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, డా.ఎరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం పురుషోత్తంరెడ్డి, మేడారపు పద్మవిద్యాసాగర్, గమిని నిరంజన్, వేముల లక్ష్మణ్, ఎరెడ్ల



జానకిరెడ్డి, అంజిరెడ్డి, సతీష్‌రెడ్డి, బొజ్జ శ్రీనివాస , వందనపు జయలక్ష్మి, రాంమూర్తి, మారం నాగలక్ష్మి, వెంకటేశ్వర్లు, మారం రజని, శ్రీనివాస్, మారం కవిత నగేష్, మారం సుష్మ రమేష్, ఉగ్గం రామకృష్ణ, సతీష్‌యాదవ్, ఎరెడ్ల రాంరెడ్డి, పల్లె మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులను కలిసిన జలందర్‌రెడ్డి

**చిట్యాల, జనవరి 08,ప్రభాతవార్త:**



పట్టణానికి చెందిన బిఆర్‌ఎస్ నాయకుడు గోధుమగడ్డ జలందర్‌రెడ్డి పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డిలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు.

# గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగించాలి

**మర్రిగూడ, జనవరి 8 ప్రభాతవార్త**

బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకాన్ని యధాతథంగా కొనసాగించాలని గొల్ల, కురుమల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల కార్పోరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్, వల్లంల సంతోష్ యాదవ్‌లు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో పథకాన్ని కొనసాగించాలని కోరుతూ గొల్ల, కురుమల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా 32 జిల్లాల్లో సుమారుగా 80 వేల మంది గొర్రెల పంపిణీ పథకం కింద రూ. 43750 డిడిలు చెల్లించారన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గొల్ల, కురుములకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు. నల్లగొండ జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో 7850 మంది గొల్ల, కురుమలు డిడిల రూపంలో రూ. 34,34,37,500 కలెక్టర్ ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. అర్హులందరికీ గొర్రెల యూనిట్లు ఇవ్వాలని సంఘం తరపున విన్నవిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన అయోధ్య యాదవ్, మారగోని రామన్న, శ్రీను, సైదులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత

**మునగాల, జనవరి 8 ప్రభాతవార్త**



మునగాల మండల కే ంద్రానికి చెందిన కైరోజు కరుణాకర్ డిసెంబర్ 31వ తేదీన ప్రమాదవశాత్తు మృతి చెందడంతో ఆయన చిన్ననాటి స్నేహితులు 1990-95 బ్యాచ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సోమవారం సేకరించిన రూ. 10 వేల నగదును మృతుని తల్లికి అందజేశారు. ఈ ఈ కార్యక్రమంలో స్నేహితులు బంగారపు శ్రీనివాస్, జిల్లా వెంకన్న, దోమ సైదులు, అంజి, అమరగాని సుమన్, వీరబోయిన శ్రీను, సురేష్, మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాల పోరుబాటనే సిపిఐ పార్టీ విధానం

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్న చంద్రశేఖర్

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 8 ప్రభాతవార్త*



ప్రజా ఉద్యమాల పోరుబాటనే విధానమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్న చంద్రశేఖర్ అన్నారు. సోమవారం సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పట్టణంలో సిపిఐపార్టీ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సెక్యులర్ లౌకికవాదంతో సిపిఐపార్టీ ముందుకు వెళుతుందన్నారు. మతతత్వ బిజెపిపై పోరాడేందుకు లౌకిక, ప్రజాస్వామ్య పార్టీలను సంఘటితం చేయడంలో సిపిఐది క్రియాశీలకపాత్ర అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాలలో దేశంలోని వివిధ ప్రాంతాలలో అనేక మత,వర్గ సంఘర్షణలు జరిగాయని దానికి ఆపార్టీ మతతత్వవిధానాలే కారణమన్నారు. మతసామరస్యం కోరుకొనే నాయకులను, మేధావులను, పార్టీలను బిజెపి దేశ ద్రోహులుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందన్నారు. దేశానికి అన్నంపెట్టే అన్నదా తలైన రైతులను దేశద్రోహులుగా, వ్యతిరేకులుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నించిన విషయం ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. ప్రజాసంక్షేమంమరిచి అభివృ ద్ధి అనేది పేదప్రజలకు, అట్టడుగు వర్గాలకు దక్కకుండా చేస్తూ అయోధ్యలో రామమందిరం నిర్మాణంకు ప్రాధాన్యత ఇస్తూ రాజకీయాలు చేయడం ఆపార్టీ విధానాన్ని అర్ధం చేసుకోవచ్చన్నారు. ప్రజలు వివేకంతో ఆలోచించి రానున్న పార్లమెంట్ ఎన్నికలలో లౌకికవాదులకు ఓటువేసి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. అ లాగే ఈనెల 19న చిలుకూరు మండలకేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాటయోధుడు దివంగత కామ్రేడ్ దొడ్డా నర్సయ్య వర్ధంతిసభ నిర్వహిస్తున్నామని ఈ సభకు కొత్తగూడెం సిపిఐ శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డితోపాటు రాష్ట్ర సిపిఐ నాయకులు పాలొ ్గంటారని సిపిఐ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్‌సభ్యుడు యల్లావుల రాములు మాట్లాడుతూ లౌకిక ప్రజాస్వామ్య, సామ్యవాద శక్తులు ఐక్యమై అన్నివర్గా ్గలకు న్యాయం చేసే ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి నడుం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యుడు కంబాల శ్రీనివాస్, నాయకులు దేవరం మల్లీ్లశ ్వరి, జడ శ్రీనివాస్, కొప్పోజు సూర్యనారాయణ, గుండా రమేష్, దొంతగాని సత్యనారాయణ, జక్కుల రమేష్, ఇందిరాల వెంకటేశ్వర్లు, జడ వెంకన్న, కొట్టు మోహన్‌రావు, చక్రాల స్టాలిన్ తదితర నాయకులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన ఆయకట్టు రైతులు

*శాలిగౌరారం 08 ప్రభాతవార్త*



శాలిగౌరారం ప్రాజెక్టుకు 2020-21 సంవత్సరంలో కేటాయించిన రూ.6 కోట్ల నిధుల దుర్వినియోగంపై సమగ్రమైన విచారణ జరిపించాలని తిరుమలగిరిలోని స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్‌కు ఆయకట్టు రైతులు, ఉమ్మడి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మెన్ చాడ సురేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గోదల నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా చాడ సురేష్‌రెడ్డి, గోదల నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ శాలిగౌరారం ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టు రైతులకు ప్రాజెక్టు అభివృద్ధి చేస్తే ఎంతో మేలు జరుగుతుందనే ఉద్దేశంతో గతంలో 2020-21 సంవత్సరంలో శాలిగౌరారం ప్రాజెక్టు రాచకాల్వ, రామన్నపేట మండలంలోని పల్లివాడ గ్రామం నుండి శాలిగౌరారం ప్రాజెక్టు వరకు 2020-21 సంవత్సరంలో నీటి మరమ్మత్తులు, పాత షట్టర్లు తీసి కొత్త షట్టర్లు వేయుటకు ప్రాజెక్టు కట్ట మరమ్మత్తుల పనులకు కేటాయించిన రూ.6 కోట్ల నిధులను ఏలాంటి రిపేర్లు చేయకుండా శాలిగౌరారం ప్రాజెక్టు కట్టపైన అక్కడక్కడ మన్ను పోసి నామమాత్రం పనులు చేశారని ఈ విషయంపై సమగ్రమైన విచారణ జరిపించి ప్రాజెక్టు అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు రైతులు పడాల సైదులు, పడాల వెంకన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామసభలు

*నేరేడుచర్లటౌన్ జనవరి 8 ప్రభాతవార్త*

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం 2022-23 సంవత్సరానికి నేరేడుచర్ల మండలంలో ఈనెల 9నుండి 12వరకు సామాజిక తనిఖీ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎండిఓ బి.శంకరయ్య సోమవారం తెలిపారు. ఈనెల 9న రోళ్లవారిగూడెం, బోడల్‌దిన ్న, మేడారం, పులగంబండతండా, 10న బూర్గులతండా, కందులవారిగూడెం, పెంచి కల్ దిన్న, చిల్లేపల్లి, దాచారం దిర్శించర్ల, 11న కల్లూరు, 12న సోమారం, వైకుంఠపురం, ముకుందాపురం, ఫత్తేపురం, ఎల్లారం, బక్కయ ్యగూడెంగ్రామాలలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఉపాధి హామీ కూలీలు, సిబ్బంది, ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని కోరారు..

## అయోధ్య అక్షింతల ఊరేగింపు

*హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 8 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలంలోని లక్కవరంలో అయోధ్య రాముడి పూజిత అక్షింతలను ఊరేగింపు చేసి ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌చామకూరి గురుపాదం, నాయకులు చామకూరి మధు, ఎడ్ల కోటిరెడ్డి, గొట్టెముక్కల నర్సింహారెడ్డి, చావగాని సైదులు, బొమ్మగాని శ్రీను, రామచం ద్రయ్య, బుర్రి ఉపేందర్‌రెడ్డి, కీతా చందర్‌రావు, నర్సింహారావు, పొలిశెట్టి ఆనంద్, శ్రీనివాస్, రామకృష్ణ, రాము, మల్లయ్య, గురవయ్య, సతీష్, శివ, పాండు,సాయిలు, మహిళభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రతి ఇంటికి రాములవారి అక్షింతలు

*కొండమల్లేపల్లి 08 ప్రభాతవార్త*



అయోధ్యలో జనవరి 22న జరిగే రామ్‌లల్లా ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా దేశంలోని ప్రతి ఇంటికి శ్రీ సీతారాముల వారి అక్షింతలు వితరణ చేస్తున్నట్లు తెలంగాణ శ్రీ హనుమాన్ శక్తి జాగరణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేశ్వరం శివయ్యచారి గురుస్వామి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర దేవాలయం వద్ద శ్రీ సీతారాముల వారి అక్షింతల వితరణ రథాన్ని కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. పట్టణంలో భరత్‌నగర్, వినాయక నగర్, వెంకటేశ్వర నగర్, పాత ఊరు, గణేష్ నగర్‌లలో సీతారాముల వారి అక్షింతలను ప్రతి ఇంటికి వెళ్లి వితరణ చేశారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి అక్షింతలను స్వీకరించారు. ఈ సందర్భంగా శివయ్యచారి గురుస్వామి మాట్లాడుతూ జనవరి 22న దేశంలో ప్రతి హిందువు కుటుంబమంతా తమ ఇంటిని అందంగా అలంకరించి ఇంటి వాకిళ్లలో ముగ్గులు వేసి సాయంత్రం సమయాన ఐదు దీపాలు వెలిగించి శ్రీరాముని పట్ల, హిందు ధర్మం పట్ల భక్తి ప్రవత్తులను, స్వాభిమానాన్ని చాటుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శ్రీ హనుమాన్ శక్తి జాగరణ సమితి యువజన విభాగం అధ్యక్షులు బత్తుల పరమేష్ గురుస్వామి, ఎంపిటిసి చెన్నగోని శివగౌడ్, బొడిగె శంకర్‌గౌడ్ స్వామి, కుంభం యాదగిరి గౌడ్, రమావత్ శ్రీను నాయక్, వెంకటయ్య, కందుల వెంకట్‌రెడ్డి, నెల్లికంటి గోపి, భూతరాజు భరత్, సైదులు, అఖిల్, ఆకాష్, వెంకి, ఉదయ్, నాగమణి తదితర సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

## చిల్లేపల్లి సహకార సంఘం చైర్మన్‌పై అవిశ్వాసంపై ఫిర్యాదు

*నేరేడుచర్లటౌన్ జనవరి 8 ప్రభాతవార్త*

నేరేడుచర ్ల మండలం చిల్లేపల్లి ప్రాథమిక సహకారసంఘం చైర్మన్‌పై అవిశ్వాసం ఏర్పాటు చేయాలని కోరుతూ చిల్లేపల్లి సహకార సంఘం డైరెక్ ్టర్లు సోమవారం జిల్లాకలెక్టర్ వెంకట్రావుకు జిల్లా సహకారసంఘం అధికారి కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. చిల్లేపల్లి సహకారసంఘంలో మొత్తం 13మంది డైరెక్టర్లు ఉండగా 1వ వార్డ్‌డైరెక్టర్ కొండ పిచ ్చయ ్య ఇటీవల మృతి చెందాడు. దీంతో 12మంది డైరెక్టర్లు ఉన్నారు. 10మంది డైరెక్టర్లు చిల్లేపల్లి సహకార సంఘంలో సమావేశమై జిల్లా కలెక్టర్‌కు జిల్లా సహకారసంఘం అధికారి కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చినట్లు డైరెక్టర్లు తెలిపారు.

## రాజీవ్ సాగర్ ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

*తుంగతుర్తి, జనవరి 8 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర మాజీ ఫుడ్ కార్పోరేషన్ చైర్మన్ మేడే రాజీవ్‌సాగర్ జన ్మదిన వేడుకల్లో భాగంగా సోమవారం మండల పరిధిలోని వెలుగుపల్లిలో హా ్యండ్ ఆఫ్ హోపు ఆధ్వర్యంలో క్రాంతి, నేతాజీ, యువసారధి అంబేద్కర్ యువసైన్యం యువజన సంఘాల వాలంటీర్ల సహకారంతో సుమారు 500మందికి ప్రతేక డాక్టర్లతో ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మన గ్రామంలో పుట్టి రాజకీయంగా అంచలంచలుగా ఎదిగి గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి నేడు గ్రామ ప్రజలకు నేనున్నానని ముందుకు వచ్చి ఉచితంగా వైద్యశిభిరం మేడే రాజీవ్ సాగర ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఆయన పేద ప్రజలకు సేవలు అందించడం చాలా సంతోషంగా ఉందని, ఇటువంటి పుట్టిన రోజులు నిండు నూరేళ్లు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు. గ్రామ ప్రజలు ఉచిత వైద్య పరీక్షుల చేయించుకోవాలని కోరారు.

## 6టీవీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మందుల సామేల్

*తుంగతుర్తి, జనవరి 8 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో సోమవారం ఎమ్మెల్యే మందుల సామేలు చేతుల మీదుగా 6టీవీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మ ంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంక ్న్నయాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురా ధకిష న్‌రావు, తుం గతుర్తి నియోజకవర్గ 6టీవీ రిపో ర్టర్ ఆకారపు ఎల్ల య్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు మడ్డి కృష్ణమూర్తి అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కాంప్లెక్స్ షాపులకు విముక్తి కల్పించి..పారదర్శకంగా టెండర్లు పిలవాలి

*మిర్యాలగూడ, జనవరి 8 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ కు ఇప్పటికైనా అధికారులు విముక్తి కల్పించాలని, తిరిగి పాదర్శకంగా టెండర్లు అహ్వానించాలని బిసి యువజన సంఘం రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, పట్టణ యూత్ అధ్యక్షులు చిలకల మురళియాదవ్‌లు డిమాండ్ చేశారు. సోమవారం బిసి యువజన సంఘం అధ్వర్యంలో అర్డీఓ చెన్నయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ లో 92 షాపులలో ప్రభుత్వం నేటికి టెండర్లు వేయకపోవడం శోచనీయమని, నిరుద్యోగులు జీవన ఉపాధి కోసం వ్యాపారం చేసుకుంటూ నెలకు రూ.25వేల నుండి 30 వరకు షాపుల యాజమాన్యాలు దళారులకు చెల్లిస్తున్నారని అరోపించారు. మున్సిపాలిటీకి దక్కాల్సిన అదాయాన్ని దళారులు గండికొడుతున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. మున్సిపాలిటీ వారు నిర్మించిన షాపులకు అధికారులు నాటి నుండి నేటి వరకు టెండర్లు వేయకపోవడంతో దళారులు తమ సొంత షాపుల్లా చలామణి అవుతున్నారన్నారు. 92షాపులకు పారదర్శకంగా



బహిరంగ టెండర్లు పూర్తి చేసి వ్యాపారస్తులకు మాత్రమే షాపులు దక్కేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నర్సింహ్మ, పట్టణ ప్రధానకార్యదర్శి నరేష్, నియోజకవర్గ నాయకులు గంగాధర్, గోపి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# 33శాతం చట్ట సభలలో మహిళలకు అవకాశం కల్పించాలి

## -ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి

*మిర్యాలగూడ,జనవరి 8 ప్రభాతవార్త*



జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ ప్రకారం 33శాతం చట్ట సభలలో మహిళలకు అవకాశం కల్పించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి అన్నారు. సోమవారం అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా అధ్వర్యంలో రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఒక రోజు సభ్యత్వ కార్యక్రమాన్ని అమె ప్రారంభించి అనంతరం సభ్యత్వాలను అందజేశారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ చట్టసభలలో మహిళా రిజర్వేషన్ బిల్లు పాస్ అయినంత మాత్రాన మహిళలకు ఒరిగిందిలేమిలేదని, ఈ ఏడాది నుండి మహిళలకు దక్కాల్సిన వాటా ఇవ్వాలన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, హత్యాచారాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయకార్యదర్శి గోవర్ధన, సీనియర్ నాయకురాలు బీబమ్మ, బంటు మంగమ్మ, పుష్ప, అచ్చమ్మ, వజీరమ్మ, పట్టణ కార్యదర్శి కంచర్ల ఊర్మిళ, ఉపాధ్యక్షురాలు కౌసల్య, సహాయకార్యదర్శి గంగారపు మణెమ్మ, మంగమ్మ, అంజలి,కృష్ణవేణి, సరిత తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో చోరీ

*త్రిపురారం,జనవరి 8 ప్రభాతవార్త*

స్థానిక రైతువేదికలో చోరి జరిగిన ఘటన అలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలకేంద్రంలోని రైతు వేదిక వెనుక భాగంలో తలుపు తాళాలు పగలగొట్టి లోపల గదిలోకి వెళ్లి బీరువాను పగలగొట్టడంతో అందులో ఉన్న దస్త్రాలు చిందరవందరగా పడిపోయాయి. ప్యాన్‌తో పాటు, భూసార పరీక్షల మిషన్లు, మైక్‌హ్యాండ్‌సెట్‌తో సహా మరికొన్ని వస్తువులు చోరికి గురైనట్లు తెలిపారు. ఘటన విషయం స్థానిక ఏఈఓ ఎల్.స్వాతి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటన స్థలాన్ని పరిశీలించారు. చోరీ విషయమై ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని ఎస్ఐ కైకూరి వీరశేఖర్ తెలిపారు.

వైడీడీ ఫోటో -5

# అయోధ్య శ్రీరాముని అక్షింతలు పంపిణీ

*ఆలేరు, జనవరి 8, ప్రభాతవార్త :*

జనవరి 22న అయోధ్య రాముని ప్రతిష్టను పురస్కరించుకుని సోమవారం పట్టణ కేంద్రంలో మెయిన్ రోడ్డు ఆవరణంలో అయోధ్య శ్రీరామ ట్రస్ట్ ఆధ్వర్యంలో దేశంలోని గడపగడపకు శ్రీరాముని అక్షింతలు పంపిణీ చేశారు. శ్రీరామ్ ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా ప్రజలందరూ ప్రతి ఇంటిలో దీపాలు వెలిగించాలని, మన ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపునివ్వడం జరిగిందని, ఇందులో భాగంగా యాదాద్రి జిల్లా ఆలేరు పట్టణంలో కూడా ప్రతి ఇంట దీపాలు వెలిగించి, దీపావళి పండుగల దీపాకాంతి వెదజల్లేలా ఉండాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఐడియా శ్రీనివాస్ తెలిపారు.

# ఊరు రా అయోధ్య అక్షింతల పంపిణీ

*త్రిపురారం, జనవరి 8 ప్రభాతవార్త*



శ్రీరామ జన్మభూమి అయోధ్యలో ఈనెల 22న రామమందిర ప్రారంభోత్సవ సందర్భంగా అయోధ్య అక్షింతల పంపణీ కార్యక్రమం ముమ్మరంగా ఊరువాడలో పండుగ వాతావరణంలో ఘనంగా సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే రామ జన్మభూమి ట్రస్ట్ అందజేసిన రాములోరి అక్షింతలను మండలకేంద్రంతో పాటు, దుగ్గేపల్లి, కంపసాగర్, బొర్రాయిపాలెం తదితర గ్రామాల్లో ఇంటింటికి తిరిగి అక్షింతలు పంపిణీ చేశారు. పెద్దదేవులపల్లి గ్రామంలో అయోధ్య అక్షింతలుంచిన కలశాలను గ్రామంలో ఊరేగించారు.

# నిర్ణీత సమయంలోగా డాటా ఎంట్రీ పూర్తి చేయాలి

*మిర్యాలగూడ రూరల్, జనవరి 8 ప్రభాతవార్త*



ప్రజాపాలన కార్యక్రమంలో మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామపంచాయతీల నుండి వచ్చిన దరఖాస్తుల డాటా ఎంట్రిని నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి జూలకంటి రంగారెడ్డి సమక్షంలో పంచాయతీ కార్యదర్శులు డాటా ఎంట్రి అపరేటర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ గత ఈనెల 28 నుండి ఈనెల 6 వరకు ప్రజాపాలన కార్యక్రమంలో 23,843 దరఖాస్తులు డాటా ఎంట్రి ప్రక్రియను ఈనెల 17లోగా పూర్తి చేయాలన్నారు. మండలంలోని ఐదు టీమ్‌లీడర్ల అధ్వర్యంలో అయా గ్రామపంచాయతీ కార్యదర్శులు వారికి కేటాయించి డాటా ఎంట్రి అపరేటర్ల వద్ద పూర్తి పారదర్శకంగా ఎలాంటి తప్పులకు అస్కారం లేకుండా ఎంట్రి ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులలో ఇప్పటి వరకు 5,645 దరఖాస్తులను డాటా ఎంట్రి చేసి జిల్లాలోని మొదటిస్థానంలో నిలిచామన్నారు. మిగిలిన దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ హరిబాబు, ఎంపిఓ వీరారెడ్డి, ఎఈ మౌనిక, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




# చెవిటి వెంకన్నకు భువనగిరి ఎంపీ టికెట్ ఇవ్వాలి

## -కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మడ్డి లక్ష్మికృష్ణమూర్తిగౌడ్

*తుంగతుర్తి, జనవరి 8 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పత్రిక విలేకరల సమావేశంలో జిల్లా నాయకులు మడ్డి కృష్ణమూర్తి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ నుండి బీసీ బిడ్డడైన చెవిటి వెంకన్నయాదవ్‌కు ఎంపీ టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి తెలియజేయడం జరిగింది. బీసీ సామాజిక వర్గానికి ఇస్తే సరైన న్యాయం జరుగుతుందని ఆయన తెలియజేశారు. చెవిటి వెంకన్నయాదవ్ గత 30 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉండడం జరిగింది. తుంగతుర్తి నియోజకవర్గంలో స్థానిక ఎమెమ్మెల్యే మందుల సామేల్‌కు అత్యధిక మెజార్టీ 52వేలతో గెలిపించాడు. ఈ తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు అలాగే భువనగిరి పార్లమెంట్ నుండి చెవిటి వెంకన్నయాదవ్‌కు టికెట్ ఇస్తే అత్యధిక మెజార్టీతో గెలిపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బండ రామరం గ్రామశాఖ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య, 3వ వార్డు మెంబర్ గడ్డం శివ, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు బయ్య ఉప్పలయ్య, యామ సత్యనారాయణ, దరిపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ

*త్రిపురారం, జనవరి 8 ప్రభాతవార్త*



మండలంలోని వస్రాంతండాలో రూ.20 లక్షల మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎంపిపి అనుముల పాండమ్మ, జడ్‌పిటిసి ధానావత్ భారతిలు స్థానిక సర్పంచ్ నగరాగౌతమితో కలసి సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల సత్వర, సమగ్రాభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగానే నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీకి సొంత భవన నిర్మాణం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, ధనావత్ భాస్కర్‌నాయక్, ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు మైలారుశెట్టి సైదయ్య, ఎంపిటిసి రవి, ఉపసర్పంచ్ రాజు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామకృష్ణ సాయి మందిరంలో శతకోటి రామనామార్చన

రాజాపేట ప్రభాతవార్త:

భక్తి భావంతో సాంప్రదాయంగా శ్రీరామ శ్రీకృష్ణ నామ జప యజ్ఞం సోమవారం రాజాపేటలో ఉత్సాహంగా సాగింది. రాజాపేటలోని అత్యంత మహిమగల అతి పురాతన కోరిన కోరికలు తీర్చే శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో రాత్రి శతకోటి హరే రామ నామ సంకీర్తన కార్యక్రమం సందర్భంగా శ్రీరామ శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగింది. సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జపయజ్ఞంలో భాగంగా రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. 7 గంటలకు ప్రారంభం అయిన ఈ కార్యక్రమం గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాల్ల శేఖర్, పబ్బోజు రాధమ్మ, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాపోలు రాంచంద్రారెడ్డి, బిర్రు సుదర్శన్, నమిల బాలకిషన్, బెజుగం శేఖర్, కూనూరు బిక్షపతి, మతంల రమేశ్వర్ దాస్, ఆనందం, నంగునూరు రాజు, ఉప్పల రమేష్, ఎక్కలదేవి సోమరాజు, బిర్రు శ్రీను, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ఠ మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్థప్రసాదాలను అందజేశారు. ప్రసాద దాత చల్లూరు గ్రామానికి చెందిన అత్తవెల్లి ఆంజనేయులు జ్ఞాపకార్థం అతని కుమారులు అత్తవెల్లి వెంకటేశం, వీరేశం కుటుంబ సభ్యులు అందజేశారు. ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు భజనలో పాల్గొన్నారు. అనంతరం అయోధ్య క్షేత్ర తీర్థ పత్ర అక్షింతల కలశంకు ప్రత్యేక పూజ భజనలు చేశారు.



## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన బొందుగుల విద్యార్థి బాల్ద జశ్వంత్

రాజాపేట ప్రభాతవార్త:



గత నెల 22న నిర్మల్ జిల్లా ఎన్టీఆర్ మిని స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో 10వ తరగతి చదువుతున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొందుగుల విద్యార్థి బాల్ద జశ్వంత్ ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టు తరపున ఆడి మంచి ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 10 నుండి 15వ తేదీ వరకు రాజస్థాన్ రాష్ట్రంలోని బీకనీర్‌లో జరిగే జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుల అష్రఫ్ జాని షేక్, వ్యాయమ ఉపాధ్యాయులు మధు, ఎస్ఎంసీ చైర్మన్ బాల్ద శ్రీశైలం, గ్రామ సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ గోపగాని బాలామని యాదగిరి గౌడ్, బాల్ద శ్రీకాంత్, మర్ల మల్లేశం, మాచి రెడ్డి సురేందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం అపర దేవి, కృపాపచారిని, జహంగీర్, నాగమణి, పాండు, వేణుగోపాల్, రాజయ్య గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు.

## గ్రామాల్లో పర్యటించిన ఎంపిపి

కొండమల్లేపల్లి 08 ప్రభాతవార్త



మండల పరిధిలోని గాజినగర్, ఎంపిటిసి పరిధిలోని సేవ్య తండా, వడిత్య తండా, కారోబార్ తండాలలో మరియు కోల్‌ముంతల్‌పహాడ్, ఎంపిటిసి పరిధిలోని రామునిగుండ్ల తండాలలో ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి సోమవారం పర్యటించారు. ఆ తండాలలోని సమస్యలను ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి దృష్టికి వచ్చిన నేపథ్యంలో తండాలలో పర్యటించి అక్కడి ప్రజలను కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపిటిసి రామావత్ రాణి రాజునాయక్, నక్రా, బాలోజీ, బాలు, ఉప సర్పంచ్ సర్దార్ నాయక్, లక్కు నాయక్, భీముడు, భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టగూడెంలో అయోధ్య రాములోరి అక్షింతల వితరణ

రాజాపేట ప్రభాతవార్త:




రాజాపేట మండలం పుట్టగూడెం గ్రామంలో సోమవారం అయోధ్య రాముని పాదస్పర్శ అక్షింతల వితరణ కార్యక్రమం గడపగడపకు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల ప్రత్యేక కలశాలతో ఊరేగింపుగా శ్రీరామ నామ భజన చేస్తూ ఇంటింటికి అక్షింతలు, అయోధ్య ఆలయ ఫోటో, కరపత్రం అందజేశారు.

## రాజాపేటలో తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ

రాజాపేట ప్రభాతవార్త:



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాజాపేట శాఖ ఆధ్వర్యంలో 2024 నూతన క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా బాధ్యులు, రఘునాథపురం స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం రమాదేవి, మండల అధ్యక్షులు బుగ్గారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పున్న సత్యానంద్, తపస్ బాధ్యులు కటకం నాందేవ్, కటకం లక్ష్మణ్, తమ్మలి శ్రీహరి, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రమోషన్స్ బదిలీ చేపట్టాలని, 317 ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, పెండింగ్ డి.ఏ ప్రకటించాలని, ఇంకా అనేక సమస్యల గురించి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పరిష్కరించాలన్నారు.

## యాదాద్రి భువనగిరి వార్త

## రాజాపేటలో చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య


రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట తహసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అనంతరం లబ్ధిదారుల నిర్దేశించి మాట్లాడారు. అధికారులు తహసిల్దార్ దామోదర్, ప్రజాప్రతినిధులు సర్పంచి ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, మేడిశెట్టి సురేష్, ఐరేని నవీన్ కుమార్, నాగిర్తి రాజిరెడ్డి, అఖిల పక్ష నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళ, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ గ్రామశాఖ అధ్యక్షులు, లబ్ధిదారులు తతదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను సన్మానించిన రాజవంశీయులు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో సోమవారం ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యని రాజవంశీయులు వజ్రేంద్రరావు సన్మానించారు. మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, ఎస్‌టిసెల్, జిల్లా యూత్ కాంగ్రెస్, మహిళ కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

కొండమల్లేపల్లి 08 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం మండల విద్యాధికారి చేతుల మీదుగా పిఆర్‌టియు తెలంగాణ 2024 క్యాలెండర్‌ను ఆ సంఘం నాయకులు ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్, జడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీనివాస్, కాంప్లెక్స్ సెక్రటరీ, చీన్యనాయక్, పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షుడు వాసికర్ల పరమేష్, ప్రధాన కార్యదర్శి గాదెపాక జగదీశ్వర్, పిఆర్‌టియు రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా తోమాల సేవ

మేళ్లచెరువు జనవరి 8 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీగోదాభూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ధనుర్మాసఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా తోమాలసేవ, సహస్రనామాలతో కుంకుమార్చనలు, పంచా మృతఅభిషేకములు, సప్తహారతులు, 24వ భాగరతి రుప్పాం పైపాశురవం ననములు, దైవనామస్మరణభజనలు, గుడిసేవలు కన్నులపండువగా జరిగా యి. ఈ కార్యక్రమాలలో దాసాశంభయ్య భద్రకాళి, సతీష్ పద్మ, వం కాయల గురునాధం కృష్ణకుమారి, మారం వంశీ శృతి, విడాల సుధీర్ హిందుభార్గవి, సంకూరి వెంకటేశ్వర్లు అనిత దంపతులు పూజా పీటలపై ఆశీనులై ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సుద ర్శనం ప్రసాదాచార్యులు,



మోహనకృష్ణమాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 12నుండి 14వరకు ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

## - ప్రారంభించనున్న మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి

నేరేడుచర్లటౌన్ జనవరి 8 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 12నుండి 14వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి ఓపెన్ టూ ఆల్ ప్రోకబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు అంబేద్కర్ యూత్‌సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలను ప్రారంభించడానికి తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి హాజరవుతున్నట్లు తెలిపారు. కబడ్డీ పోటీలలో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు ప్రథమ బహుమతి రూ.15,016లు, ద్వితీయ బహుమతి రూ.12,016లు, తృతీయ బహుమతి రూ.10,016లు, చతుర్ధ బహుమతి రూ.8,016లు, పంచమ బహుమతి రూ.6,016లతోపాటు షీల్డ్, బెస్ట్ రైడర్, బెస్ట్ క్యాచర్‌కు రూ.1,016లు చొప్పున అందజేయనున్నట్లు తెలిపారు. ప్రో.కబడ్డీ రూల్స్ ప్రకారం క్రీడలు నిర్వహిస్తామని, అంపైర్లదే తుదినిర్ణయమన్నారు. క్రీడాకారులు తమ జట్ల పేర్లను ఈనెల 11 రాత్రి 9గం.వరకు సెల్: 9966110125, 7799857 891, 7799094394 నెంబర్లను సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

# కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ

నేరేడుచర్లటౌన్ జనవరి 8 (ప్రభాతవార్త)



కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ సౌజన్యంతో నేరేడుచర్ల మండలంలోని నేరేడుచర్ల, దిర్శించర్ల, పెంచికల్‌దిన్నె, మేడారం, దాచారం, సోమారం, చింతకు ఒట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న 200మంది విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వి ద్యాధికారి చత్రునాయక్ మాట్లాడుతూ కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అభివృద్ధికోసం చేస్తున్న కృషి అభినందనీయమని, నిరంతరం సమాజ అభివృద్ధికోసం పాటుపడటం కొందరికే సాధ్యమవుతుందని ఆ కొందరిలో కస్తూరి శ్రీచరణ్ ముందుంటారని అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నతపా ఠశాల నేరేడుచర్ల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గుడిపాటి కోటయ్య, పిడమర్తి వీరబాబు, ఎలకపల్లి మహేష్, నవీన్‌రెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాసరావు, పి.సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్, కొండయ్య, ఉమాపతిరెడ్డి, గోపయ్య, ఉపా ధ్యాయులు పద్మావతి, మాతంగి సైదులు, నరసింహారావు, మాధవి, స్రవంతి, కళ్యాణి, భవాని, పొన్నం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీస్వయంభు శివలింగమునకు రుద్రాభిషేకములు

మేళ్లచెరువు జనవరి 8 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభుశంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమునకు ఏకాదశ మహాన్యాసపూర్వక రుద్రాభిషేకములు, బిళ్వార్చనలు, నమకం చమకంఅభిషేకములు, అష్టోత్తర శతనామాలతో కుంకుమార్చనలు, హారతులు, అన్నప్ర సాదవితరణ, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్య నిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివద నుంజ యశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 8 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ పట్టణంలోని 25వ వార్డులో సీతారాంనగర్ కాలనీలో తల్లిదండ్రులు ఇద్దరు మరణించి అనాధలైన పిల్లలకు తండ్రి దశదినకర్మ నిర్వహణ కోసం 50 కేజీల బియ్యాన్ని ఓపెన్ ఐస్ సొసైటి సభ్యులు సోమవారం అందజేయడం జరిగింది. రావులపాటి ఉపేందర్ ఇటీవల మృతి చెందగా ఆయన భార్య సుజాత సం వత్సరంక్రితం మృతి చెందారు. ఈ సందర్భంగా ఓపెన్ ఐస్‌సొసైటి సభ్యులు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఇద్దరు మరణించడంతో దిక్కులేని ఇద్దరు పిల్లలకు సేవా దృక్పధంతో ఆర్థిక సహాయం చేయడం జరిగింది అన్నారు. కాగా ఇద్దరు కుమారుల్లో పెద్ద కుమారుడు రాజేష్, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతుండగా, చిన్న కుమారుడు లోకేష్ నేరేడుచర్ల బిసి హాస్టల్‌లో ఉంటూ ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. ఈ కార్యక్రమంలో సొసైటి సభ్యులు సులువ శ్రీను, సులువు చంద్రశేఖర్ (చందు), పిల్లి శివకుమార్, దగ్గుపాటి రమేష్, యూసుఫ్ తదితరులు కోరారు.

# నేడు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత బస్‌పాస్‌ల పంపిణీ

నేరేడుచర్లటౌన్ జనవరి 8 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు మండలాలు, పరిసర గ్రామాల్లోని దివ్యాంగులకు ఈనెల 9న మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్టీసి డిపోమేనేజర్ ద్వారా ఉచితంగా బస్‌పాస్‌లను పంపిణీ చేయనున్నట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి సోమవారం తెలిపారు. అవసరమైన దివ్యాంగులు ఉదయం 9గం.లకు నేరేడుచర్ల మున్సిపాల్టీ కార్యాలయానికి ఆధార్‌కార్డు, సదరన్ సర్టిఫికెట్ జిరాక్స్‌లు, పాస్‌ఫోటోతో రావాలని దివ్యాంగులు, వికలాంగులైన మహిళలకు కూడా బస్‌పాస్‌లు తీసుకొని డీలక్స్ బస్‌లలో ప్రయాణం చేయవచ్చని తెలిపారు.

## హుజూర్ నగర్ వార్త

# నందిపాటి ఇందిరకు ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డ్

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 8 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన సీతవారిగూడెం పాఠశాలలో పనిచేస్తున్న ప్రభుత్వ టీచర్ నందిపాటి ఇందిరకు సూర్యాపేట జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డ్ లభించింది. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయితీరాజ్, గిరిజన, శిశుసంక్షేమశాఖ మంత్రి ధనసిరి సీతక్క చేతుల మీదుగా ఆమె ఈ ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డ్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు కొంగల వెంకట్, ప్రధాన కార్యదర్శి సుభాష్ చౌహాన్, నందిపాటి నరసింహారావు, సైదులు, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ధనుర్మాస శోభాయాత్రకు మంత్రి ఉత్తమ్‌కు ఆహ్వానం

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 8 (ప్రభాతవార్త)



ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా హుజూర్‌నగర్ పట్టణంలోని వేణుగోపాల సీతారామచ ంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నేడు నిర్వహించబోయే శోభాయాత్ర కార్యక్రమానికి రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని, ఆలయ కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, అర్చకులు,దేవాదాయ కమిటి సభ్యులు సోమవారం హైద్రాబాద్‌లోని మంత్రి సచివాలయం కార్యాలయంలో కలిసి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్య క్రమంలో మేళ్లచెరువు శివాలయ అర్చకులు ధనుంజయశర్మ, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సాగర్ ఎడమకాలువ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్,మాజీ జడ్‌పిటిసి గల్లా వెంకటేశ్వర్లు, తన్నీరు మల్లికార్జున్, ఎరగాని నాగన్నగౌడ్ తదితరులున్నారు.

# సఫాయి కర్మచారిల పునరావసానికి కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

## జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యులు డాక్టర్ పిపి.వావా

*మిర్యాలగూడ, జనవరి 8 ప్రభాతవార్త*

మేహ్తర్ వృత్తి నుండి విముక్తి పొందిన సఫాయి కర్మచారిల పునరావసానికి కేంద్ర,రాష్ట్ర సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ సభ్యులు డాక్టర్ పిపి.వావా అన్నారు. సోమవారం మి ర్యాలగూడ డివిజన్ పరిధిలోని మున్సిపాలిటీలలో సఫాయి కర్మచారిలు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలుసుకునేందుకు ని ర్వహించిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ స ఫాయి విముక్తి చట్టం 2022కింద సఫాయి కర్మచారిలకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలని జరిగిన అనేక పోరాటాల ఫలితం సుప్రీంకోర్టు అదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు తమ కమిషన్ వచ్చిందన్నారు. పలు మున్సిపాలిటీల్లో కర్మచారిల వివరాలు లేకపోవడం,పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం ఇవ్వడం లేదని గుర్తించినట్లు పేర్కొన్నారు. సఫాయి కర్మచారిలకు, పారిశుద్ధ్య కార్మికుల గురించి అధికారుల వద్ద పూర్తి వివరాలు లేకపోవడం, సఫాయి కర్మిచారిలకు సాధారణ రుణాలు రూ.15లక్షల వరకు 3శాతం వడ్డీపై రుణ సదుపాయం, మహిళా సాధికారిత యోజన కింద రూ.2లక్షల వరకు 2 నుండి 5శాతం వడ్డీ, మహిళా సమృద్ధి యోజన కింద లక్ష రూపాయలు ఒకశాతం వడ్డీ, మైక్రో క్రెడిట్ ఫైనాన్స్ కింద లక్షరూపాయలు, విద్యారుణం కింద 10లక్షలు, విదేశీ చదువులకు 20లక్షలు రుణం, గ్రీన్ బిజినెస్‌కు 15లక్షల నుండి 50లక్షల రుణాలు ఇస్తున్నామని తెలిపారు. పథకాల గురించి మున్సిపల్ కమిషనర్లు సంపూర్ణ సమాచారం ఇవ్వకపోవడంతో అగ్రహం వ్యక్తం చేశారు. కర్మచారిలకున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అర్డీఓ బి.చెన్నయ్య కోరారు. కేంద్ర రాష్ట్ర సఫాయి కర్మచారిలకు, పారిశుద్ధ్య కార్మికుల గురించి అధికారులకు సరైన సమాచారం, వివరాలు తెలియకుండా ఉన్నారని కమిషన్ సభ్యుల దృష్టికి రాష్ట్రసఫాయి కర్మచారికమిషన్ సభ్యుడు అశోక్‌రాథోడ్ తీసుకెళ్లారు. ఎస్సీ, అట్రాసిటీ కేసుల కింద బాధితులకు రూ.30 లక్షలు చెల్లి ంచామని మిర్యా లగూడ డిఎస్‌పి వెం కటగిరి వివరించారు. ఈ సమా వేశంలో నల్లగొండ జిల్లా ఎస్‌సి కార్పొ ేంషన్ ఇడి శ్రీనివాస్, కమిషన్ న ెలహాదారుడు గిరేందర్‌నాథ్‌జీ, మిర్యాల గూడ మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, నల్లగొండ మున్సిపాలిటీ డిఇఇ, దేరవకొండ, హాలియా, నకిరేకల్, చండూర్, చిట్యాల, నంది కొండ మున్సిపల్ కమిషనర్లు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




### స్వాగతం పలికిన మున్సిపల్ చైర్మన్ భార్గవ్..

మిర్యాలగూడ మున్సిపాలిటీకి తొలిసారిగా విచ్చేసిన జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యులు డాక్టర్ పిపి.వావాను మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి, స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో అర్డీఓ చెన్నయ్య, డిఎస్‌పి వెంకటగిరి, కమిషనర్ పూర్ణచందర్‌లున్నారు.

# ఈ నెల 11న మత్స్యగిరి దేవస్థానం హుండీ లెక్కింపు

*వలిగొండ, ప్రభాతవార్త :*

మండలంలోని వెంకటాపురం గ్రామంలోని మత్స్యగిరి లక్ష్మీన రసింహా స్వామి వారి దేవస్థానంలోని హుండీలను ఈ నెల 11వ తేదీన దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి, రెవెన్యూ అధికారులు, పోలీసు శాఖ, గ్రామ సర్పంచ్, గ్రామపెద్దల సమక్షంలో తెరిచి లెక్కించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి సల్వారి మోహన్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఈ నెల 14న మత్స్యగిరి క్షేత్రంలో గోదారంగనాధ స్వామి వారి కళ్యాణం

*వలిగొండ, ప్రభాతవార్త :*

మండలంలోని బీ.వెంకటాపురం గ్రామంలోని మత్స్యగిరి క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలు గత నెల 17వ తేదీ నుండి ఈ నెల 14వ తేదీ వరకు జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఈ నెల 14 న గోదార ంగసాదస్వామి వార్ల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నందున భక్తులు అదిక సంఖ్యలో కళ్యాణంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఈవో సల్యాది మోహన్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో కోరారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని విస్తృతప్రచారం


*వలిగొండ, ప్రభాతవార్త ::*



వలిగొండ మండలంలోని సంగం గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. హెల్త్ డిపార్టుమెంట్, అగ్రికల్చర్ డిపార్టుమెంట్, బ్యాంకింగ్ డిపార్ట్‌మెంట్ సంబంధిత అదికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా వీటి ద్వారా ప్రజలకు అవసరమైన ఉపయోగకరమైన కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రోగ్రాం నోడల్ అధికారి మౌనిక, ఎస్‌బీఐ వలిగొండ వివరించారు. ఈ మోడీ వర్చువల్ విధంగా గురించి రైతులకు వివరించి దీని సబ్సిడీ గురించి గ్రామానికి దగ్గరలో ఉన్న పొలంలో దాని రాయల్ రన్‌ను రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కీసరి రాంరెడ్డి, సంకల్పయాత్ర ప్రోగ్రాం కో.ఆర్డినేటర్ రాచకొండ కృష్ణ, గంగాపురం రాజేశ్వరి, రవి, వార్డుమెంబర్, ఉపసర్పంచ్ పద్మ లాలయ్య, అంగన్‌వాడీ టీచర్ ప్రేమలత, ఏఎన్‌ఎం రాజేశ్వరి, జంగమ్మ, జ్యోతి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మంద నరసింహా, జిల్లా ఓబీసీ కార్యవర్గ సభ్యుడు కందుల తానిషా, భాజపా మండల ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి వెంకటేష్, భాస్కర్‌గౌడ్, మండల ఉపాధ్యక్షుడు, బూత్ అధ్యక్షులు తాడూరి మహేందర్, గంగాపురం నరేష్, ఉండాడి జంగయ్య, చెక్క ఇస్తారి, వివిధ పార్టీల నాయకులు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులు జ్ఞాననిర్మాణం చేసుకునేలా ఉపాధ్యాయులు దోహదపడాలి

*వలిగొండ, ప్రభాతవార్త :*



ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ శిక్షణా సమావేశం విద్యార్థి స్థాయిని దృష్టిలో ఉంచుకుని అభ్యసనా సన్నివేశాలు కల్పించి జ్ఞానం నిర్మాణం చేసుకునేలా ఉపాధ్యాయులు దోహదపడాలని జిల్లా పరిశీలకుడు చొల్లేటి శ్రావన్‌కుమార్ పేర్కొన్నారు. పూర్తి తరగతి వ్యూహంలో భావనను ఏర్పర్చి పుస్తకాన్ని, పీరియడ్ ప్రణాళిక, వర్క్‌బుక్కును అనుసంధానం చేసుకోవాలని, తద్వారా అభ్యసనం అర్ధవంతంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి వేపూరి శ్రీధర్, నోడల్ అధికారి ఎస్.భాస్కర్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఆనంద్, రిసోర్స్ పర్సన్ లక్ష్మారెడ్డి, నరేందర్‌రెడ్డి, కుమారస్వామి, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెలంగాణ నూతన ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

## -ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్

*మోత్కూర్ ప్రభాతవార్త:*

పదేళ్ల తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని, నూతన ప్రభుత్వం వెంటనే సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని పలు పాఠశాల కళాశాలలో ఎఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన శాంతి కుమార్ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన సంఘం ఏఐఎస్ఎఫ్ అని తెలిపారు. 1936 ఆగస్టు 12న ఏర్పడి బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా విద్యార్థులను, యువతీ, యువకులను ఏఐఎస్ఎఫ్ ఏకం చేసిందన్నారు. స్వాతంత్ర్యానంతరం అందరికి సమానమైన, శాస్త్రీయ విద్య అందాలని పోరాడిన సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. ప్రతి గ్రామంలో పాఠశాల కావాలని, సంక్షేమ హాస్టల్‌లు ఏర్పాటు చేయాలని, స్కాలర్షిప్ విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ అలుపెరుగని పోరాటాలు నిర్వహించిందన్నారు. విద్యా వ్యాపారీకరణ, ప్రైవేటీకరణ, కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తున్నామని, ఆ పోరాటాల్లో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఉప్పుల శాంతి కుమార్ పిలుపునిచ్చారు. నూతన ప్రభుత్వం వెంటనే పాఠశాలలో, కళాశాలలో, యూనివర్సిటీలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి, టీచర్ పోస్టులను భర్తీ చేయాలని శాంతి కుమార్ డిమాండ్ చేశారు. మోత్కూర్ మండల కేంద్రంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు రవాణా సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, వారికి కళాశాల వసతి గృహాన్ని మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు చరణ్, అరవింద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

*ఆలేరు జనవరి 8, ప్రభాతవార్త ::*



వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో వాసవి పరపతి సంఘం ఐడియా శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం రోజున స్థానిక పట్టణ కేంద్రం పద్మావతి గార్డెన్‌లో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవి ష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్ర ధాన కార్యదర్శి సారాబ్ సంతోష్, నీలా రామన్న, అయిత వెంకటేష్, కస్తూరి వెంకటేష్, తోట ప్రశాంత్, సముద్రాల రవి, ఎరం బాలచెందర్, బచ్చు మణికంఠ, కొత్తవేరేశం జిలలు శ్రీను, చందా సాయిబాబా, కస్తూరి శ్రీను, నాగబండి నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇరుముడి కట్టుకుని శబరియాత్రకు బయలుదేరిన అయ్యప్పస్వాములు

*తుర్కపల్లి, ప్రభాతవార్త :*



తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీఅయ్యప్ప కొండ సన్నిధానం నుండి తిప్పారం నాగేష్ గురుస్వామి ఆధ్వర్యంలో పెండెం శ్రీనివాస్ గురుస్వామిలు కరకమలముల చేత ఇరుముడి పూజా మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి తుర్కపల్లి మండలం కేంద్రంలోని రామాలయం నుండి దుర్గమ్మ గుడి వరకు పాదయాత్రగా వెళ్ళి అయ్యప్ప నామస్మరణతో శబరి యాత్రకు బయలుదేరారు. శబరికి బయలుదేరిన గురు స్వాములు తిప్పారం బ్రహ్మచారి, బోయిన కుమార్, జూపల్లి గణేష్, కట్కూరి రాజుగౌడ్, అన్నోజు సిద్దయ్యచారి, అనోజు కిరణ్‌చారి, కూరెళ్ల సందీప్‌చారి, వంగాల ఉదయ్‌కిరణ్, ఉదయ్‌కిరణ్, కూరెళ్ళ సందీప్‌చారి, గంగారబోయిన కార్తీక్, కూరెళ్ల వినోద్, లింగాల నరసింహా, కటుకూరి మనితేజ్, కూరెళ్ల తేజేశ్వర్, కసిరబోయిన బాలకృష్ణ, కూరెళ్ళ ఉపేందర్‌చారి, కళాసికం జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న క్రిష్టయ్య, ఆయుష్ష అనుభవ సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, నాయకులు పసుల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాఇ స్టాఫ్ బాల్ క్రీడకు ఎంపికైన మనూష

*తుర్కపల్లి, ప్రభాతవార్త :*



ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి బాల్ క్రీడకు తుర్కపల్లి మండలం వాసాలమర్రి జడ్పీ ెహ చ్‌ఎస్ విద్యార్థి బండారు మనూష ఎంపి కైంది. డిశంబర్‌లో ఆదిలాబాద్ జిల్లా నిర్మల్‌లో జరిగిన అంతర్ జిల్లా స్టాఫ్ బాల్ క్రీడలో మంచి నైపుణ్యాన్ని కనపరిచేందుకు జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈ నెల 10వ తేదీ నుండి 15వ తేదీ వరకు రాజస్థాన్ బిక్నూర్‌లో జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాలమణి, గ్రామసర్పంచ్ పోగుల ఆంజనేయులు, ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్, ఎస్ఎంసీ చైర్మన్ బొల్లారం రేఖ, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పీఈటీ వీరేశం అభినందించారు.

## ఆలయ సమస్యను పరిష్కరించండి

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ మోహినికుంట మల్లికార్జున స్వామి ఆలయంలో ఆలయ కమిటీ, పూజారుల మధ్య నెలకొన్న వివాదాన్ని వెంటనే పరిష్కరించాలని ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ పాలక వర్గ కమిటీ సభ్యులు దేవాదాయ శాఖ కమిషనర్‌చంద్రశేఖర్‌కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. భక్తుల కోరికలు తీర్చే శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వస్తున్న నేపథ్యంలో హుండీ ఆదాయంలోపూజారులకు, ఆలయ కమిటీకి మధ్య వివాదం నడుస్తుందని, వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు.

## గుండెపోటుతో సౌదిలో చందుర్తి వాసి మృతి

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రానికి చెందిన కైర నాగయ్య (50) అనే వ్యక్తి సౌదీలో గుండెపోటుతో సోమవారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల కథనం ప్రకారం నాగయ్య ఉపాధి నిమిత్తం పది సంవత్సరాల క్రితం సౌదీ దేశం వెళ్లాడు. అక్కడ ఓ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నాడు. నాగయ్యకు గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స గత కొద్ది రోజుల క్రితం జరిగింది. ఇటీవల మళ్లీ గుండెకు సంబంధించిన వ్యాధి రావడంతో 15 రోజుల నుంచి ఆసుత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడి భార్య గంగ గత 20 సంవత్సరాల క్రితమే మృతి చెందింది. మృతుడికి ముగ్గురు కుమారులున్నారు. మృతుడి శవాన్ని స్వగ్రామానికి తరలించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు గడువు జనవరి 20 వరకు పొడగింపు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో గురుకుల విద్యాలయాల్లో ఐదవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు గడువు ఈ నెల 20 వరకు పొడగించడం జరిగిందని జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సమన్వయ అధికారి ఎం. మంజూల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బిసి పాఠశాలలో 5వ తరగతిలో గురుకుల ప్రవేశాల కోసం 2023-24 సంవత్సరంలో నాల్గవ తరగతి చదువుతున ్న అర్హులైన విద్యార్థినీ, విద్యార్థులు ఈ నెల 20 వరకు ఆన్‌లైన్‌లో వంద రూపాయల రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని, 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షల ఫిబ్రవరి 11న జరుగుతుందని, ఇతర వివరాలకు వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఆమె పేర్కొన్నారు.

## ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాసిపేట 2వ ఇంక్లయిన్ మైనింగ్ సర్దార్ రమేష్ కొద్ది రోజుల క్రితం మైన్ యాక్సిడెంట్ అయ్యి చికిత్స నిమిత్తం రామగుండం ఏరియా ఆసుపత్రిలో అడ్మిట్ అయి చికిత్స పొందుతూ దురదృష్ట వశాత్తు మృతి చెందగా, విషయం తెలుసుకున్న ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అక్కడికి సోమవారం చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకొని, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకులు ఎం.రవికుమార్ ఉన్నారు.

## మొక్కు తీర్చుకునేందుకు వేములవాడకు పాదయాత్రగా వెళ్లిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు

ముత్తారం, ప్రభాతవార్త.



మంథని ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విజయం సాధిస్తే పాదయాత్రగా వేములవాడకు వచ్చి రాజన్నను దర్శనం చేసుకుంటానని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య గతంలో మొక్కుకున్నారు. అనుకున్న విధంగా మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు 5వ సారి భారీ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా మొక్కు తీర్చుకునేందుకు మద్దెల రాజయ్య పూనుకున్నారు. ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్‌లోని తన ఇంటి నుంచి సోమవారం కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్యతోపాటు వేములవాడకు పాదయాత్రగా బయలు దేరారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీతోపాటు కాంగ్రెస్ నాయకులు పాదయాత్రగా వెళ్తున్న మద్దెల రాజయ్యకు పూలమాలలు, కాంగ్రెస్ జెండా అందించి పాదయాత్రను ప్రారంభింపజేశారు. కాగా వేములవాడకు చేరుకున్న అనంతరం ఆయన స్వామివారికి తలనీలాలు సమర్పించి,మొక్కులు చెల్లించుకోనున్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బియ్యాని శివ కుమార్, కాంగ్రెస్ నాయకులు చంద్రమౌళి, గోస్కుల రమేష్ తదితరులున్నారు.

## సీత, రాముడు, లక్ష్మణ ఆంజనేయ వేశధారణతో.... గ్రామంలో గడప గడపకు శ్రీరాముల వారి అక్షింతలు అందజేత

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో శ్రీరాముల వారి అక్షింతలు ఇంటింటికి అందజేస్తున్నారు. ఇందులో భాగంగా సుందరగిరి గ్రామంలో సోమవారం రోజున చిన్నారులతో సీత, రాముడు, లక్ష్మణ, ఆంజనేయుడి వేశధారణలు వేయించి గడప గడపకు తిరుగుతూ శ్రీరాముల వారి అక్షింతలు పంచారు. స్థానిక హనుమాన్ దేవాలయం నుండి పురవీధులలో ఊరేగింపుగా వేంకటేశ్వర స్వామి ఆలయం వరకు శోభాయాత్రగా వచ్చి మొట్ట మొదటి కరపత్రం, దేవాలయ ఫోటో స్వామి వారికి సమర్పించిన తదుపరి గ్రామంలోని గడప గడపకు తిరుగుతూ రామనామ సంకీర్తనలు చేస్తూ అక్షింతలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, శ్రీరామ జన్మభూమి సేవా తీర్థ ట్రస్ట్ మండల సంయోజక్ శ్రీరామోజు రాజ్‌కుమార్, జీల రాజు, గ్రామ పెద్దలు చీకోటి రమణయ్య, చిట్టంపల్లి కనుకయ్య, పెసరి రాధాకృష్ణ, కంది రమేష్, శ్రీమూర్తి సమ్మయ్య పెసరి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిఎంకు అధికారుల సంఘం వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్‌కు సిఎంఓఎఐ అధికారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో ప్రతిపాదించిన అధికారులకు నూతన క్వార్టర్స్ నిర్మాణం ఆర్‌సిఓఎ క్లబ్, జిమ్‌లో ఎసి సౌకర్యం, శారదానగర్ కాలనీలో యోగా సెంటర్ నిర్మాణం, అన్ని ఏరియాలలో ఆర్‌ఓ ప్లాంట్స్, అలాగే అధికారులకు, వారి కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రత్యేక సమయం, ప్రత్యేక మందుల కౌంటర్ ఏర్పాటు చేయాలని, పవర్ హౌస్ కాలనీలో సిసి రోడ్స్, శారదానగర్ కాలనీలో క్వార్టర్స్ రిపేర్, డాక్టర్స్ కాలనీలో తగినన్ని కార్ల షెడ్స్ తదితర అంశాల గురించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఎంఓఎఐ అధ్యక్షులు పొనగోటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మధూకర్, ట్రెజరర్ శ్రావణ్ కుమార్, బాలసుబ్రహ్మణ్యం, సాంబశివ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి నాయకుల పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఓసిపి 5లో ఫీమెల్ మజ్దూర్‌గా కొనసాగుతున్న నర్మద రోడ్డు యాక్సిడెంట్‌లో గాయపి, ఆసుపత్రిలో చికిత్స పొంది డిస్‌ఛార్జ్ అయ్యారు. ఇంటి వద్ద రెస్ట్ తీసుకుంటుండగా, ఎఐటియుసి నాయకులు సోమవారం ఆమెను పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో నాయకులు మహేష్, ప్రభుదాస్, ఎడవెల్లి రాజిరెడ్డి తదితరులున్నారు.

## స్కూల్ పాయింట్ల వద్దకు మధ్యాహ్న భోజనం బియ్యం సరఫరా చేయాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



స్కూల్ పాయింట్ల వద్దకు నేరుగా మధ్యాహ్న భోజన బియ్యం సరఫరా చేయాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి పాఠశాలకు బియ్యం సరఫరాపై సంబంధిత అధికారులు, స్టేజీ 2 రవాణా కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి స్టేజ్ 2 రవాణా కాంట్రాక్టుల ద్వారా సరఫరా అయ్యేమధ్యాహ్న భోజన బియ్యం నేరుగా స్కూల్ పాయింట్ల వద్దకే రవాణా చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. బియ్యం తూకం నాణ్యత విషయంలో ఎటువంటి ఫిర్యాదుల వచ్చిన సంబంధిత ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌ఛార్జిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఈవో మాధవి, జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, జిల్లా మెనేజర్ పౌరసరఫరాల సంస్థ శ్రీకాంత్ రెడ్డి, ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌ఛార్జిలు, స్టేజ్ 2 రవాణా కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ మున్సిపల్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాస తీర్మానం





మొదటి పేజీ తరవాయి

అయితే గత నెలలో నిర్వహించిన శాసన సభ ఎన్నికల తరువాత మరో ఆరుగురితో పాటు స్వతంత్రులు కలిపి మొత్తం ఏడుగురు కాంగ్రెస్‌లో చేరారు. దీంతో మున్సిపాలిటీలో కాంగ్రెస్ బలం 34కు చేరింది. వీరంతా కలిసి చైర్మన్ సైదిరెడ్డి పై అవిశ్వాసం ప్రకటించారు. కాగా, అవిశ్వాసం తీర్మానంపై సోమవారం నిర్వహించిన ఓటింగ్‌లో కాంగ్రెస్‌కు 41 ఓట్లు వచ్చాయి. అయితే బిఆర్ఎస్ విప్ జారీచేసిన నేపథ్యంలో ఆపార్టీ నుంచి గెలిచిన 15 మంది కౌన్సిలర్లకు పదవీ గండం ఏర్పడనుంది. అవిశ్వాసతీర్మానం నెగ్గడంతో నూతనంగా మున్సిపల్ చైర్మన్‌గా కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ఎన్నుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ముఖ్య అనుచరుడిగా పేరుగాంచిన బుర్రి శ్రీనివాస్‌రెడ్డి నూతన చైర్మన్‌గా అవకాశం కాంగ్రెస్ పార్టీ కల్పించనుంది.

### తాత్కాలిక చైర్మన్‌గా అబ్బగోని రమేష్‌గౌడ్

మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డిపై కౌన్సిలర్‌లు పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఉన్న అబ్బగోని రమేష్‌గౌడ్ ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం నూతన అధ్యక్షుడు ఎన్నిక అయ్యేంతవరకు అధ్యక్షునిగా కొనసాగుతారని నల్లగొండ ఇంచార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్ తెలిపారు. సోమవారం నల్లగొండ మున్సిపల్ సమావేశ మందిరంలో నిర్వహించిన అవిశ్వాస తీర్మాన సమావేశంలో మొత్తం కౌన్సిలర్లు 46 మంది హాజరయ్యారని దీనిలో 41 మంది సైదిరెడ్డి అవిశ్వాస తీర్మానం అనుకూలంగా ఓటువేశారని, టిఆర్ఎస్‌కు చెందిన ఐదుగురు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుండి 8వ వార్డు కౌన్సిలర్ పిల్లిరామరాజు యాదవ్ తటస్థంగా ఓటు వేశారని, బిజెపి మున్సిపల్ ఫ్లోలీడర్ బండారు ప్రసాద్ సమావేశానికి హాజరు కాకుండా గైర్హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ నుండి నిర్ణయించిన తేదీలలో చైర్మన్ ఎన్నిక నిర్వహించినట్లు ఇంచార్జికలెక్టర్ తెలిపారు. అవిశ్వాస సమయంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి తనకనుకూలంగా తానే ఓటు వేసుకోలేపోయారు. గత రెండు రోజుల క్రితం క్యాంపుకు వెళ్ళిన కౌన్సిలర్లు నేరుగా మున్సిపాలిటీకి చేరుకున్నారు. చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద పోలీసులు ప్రతిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.

తాత్కాలిక మున్సిపల్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ మాట్లాడుతూ గత 4 సంవత్సరాల నుండి అనేక వేధింపులకు అవమానాలను గురిచేసిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అహంకారపూరిత వైఖరికినిరసనగానే తామే అవిశ్వాసతీర్మానం ప్రవేశపెట్టామని తెలిపారు. ఒక మహిళా కౌన్సిలర్ ఇంటిపైన దాడిచేసినదుర్మార్గులు గత పాలకులన్నారు. ఉన్న 21మంది కౌన్సిలర్లు, 16 మంది వారికి వ్యతిరేకంగా ఉన్నారని, ఇలాంటి సందర్భంలో విప్ ఎలా జారీ చేస్తారని ప్రశ్నించారు. మొత్తం ఉన్న సభ్యుల్లో 41 మంది ఆయనకి వ్యతిరేకంగా ఓటు వేశారని తెలిపారు. సహకరించిన రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డికి మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ బుర్రిశ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి మాట్లాడుతూ గత నాలుగేండ్లుగా మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో వందల కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. అవినీతి చేస్తే అవిశ్వాసం పెట్టారని పేర్కొన్నారు. కొందరు కౌన్సిలర్లు, ఏ పార్టీ అధికారంలో ఉంటే అక్కడ ఉంటారని, డబ్బుకు అమ్ముడుపోయిన వారు మళ్ళీ ఎలా ప్రజలకు న్యాయం చేస్తారో పట్టణ ప్రజలు అలోచించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ విధించిన విప్‌ను దిక్కరించి కాంగ్రెస్ పార్టీకి ఓటేశారని తెలిపారు. బిఆర్ఎస్ గతంలో రాజకీయ విలువలతో మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డుపల్లి లక్ష్మిపై అవిశ్వాసం తీర్మనంపెట్టలేదని గుర్తు చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఇలాంటి రాజకీయాలు తగదని హితువు పలికారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎమ్మెల్యే, మంత్రిగా ఉన్న 20ఏళ్ళ కాలంలో నల్లగొండ మున్సిపాలిటీలో ఏం అభివృద్ధి చెందలేదని విమర్శించారు. కనీసం ఇప్పుడైనా నల్లగొండ పట్టణం అభివృద్ధి మీద కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టి పెట్టాలన్నారు. కుట్రలు కుతంత్రాలతో బిఆర్ఎస్ పార్టీ అన్యాయంచేసిన కౌన్సిలర్లపై అనర్హత వెయిట్ వేయాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.



## జాన్‌పహాడ్ ఉర్సు నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి



**ప్రభాతవార్త, సూర్యాపేట :** జాన్‌పహాడ్ ఉర్సు నిర్వహణ నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 25 నుండి 28 వరకు జరిగే జాన్‌పహాడ్ ఉర్సు నిర్వహణ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిరంతర విద్యుత్, తాగు నీరు అందించాలన్నారు. పారిశుద్య పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఉర్సుకు వచ్చే భక్తుల రద్దీని దృష్టితలో పెట్టుకుని ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలన్నారు. ఉర్సు నిర్వహణ నేపథ్యంలో హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని కలెక్టర్ తెలిపారు. పూజా సమయంలో భకు _లకు ఇబ్బందులు కలగకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని, పోలీసులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. దర్గా ప్రాంతంలో పార్కింగ్ స్థలం, మెడికల్ క్యాంపులను, తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఇద్యుత్, మిషన్ భగీరథ, పంచాయితీరాజ్, మెడికల్, రెవిన్యూ శాఖల అధికారుల సిద్దంతో పాటు పోలీస్ సిబ్బంది కూడా విధులను నిర్వహించాలని సూచించారు. ఇతర జిల్లాల నుండి భక్తులు రానున్నందున తగిన సౌకర్యాలు కల్పించాలని, ఆర్‌టిసి బస్సులను నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంక, ఎసిపి నాగేశ్వరరావు, జడ్పీ సీఈవో సురేష్‌కుమార్, డిపివో యాదయ్య, డిఎస్‌పి నాగభూషణం, వక్ఫ్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌కె మహిముద్, సర్పంచ్ కృష్ణ, శ్రీనివాస్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందిస్తాం

-ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య



**బొమ్మలరామారం, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పాలనలో ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందిస్తామని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం నాడు మండల అభివృద్ధి కార్యాలయంలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిధిగా హాజరై అనంతరం మాట్లాడుతూ .. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఒక నెల కావస్తున్నా ఇచ్చిన వాగ్ధానాల మేరకు ఆరు గ్యారెంటీలలో భాగంగా నియోజకవర్గంలోని ఏడు మండలాలలో ఆరు గ్యారెంటీలకు సంబంధించిన లబ్ధిదారుల దరఖాస్తులు తీసుకున్నామని, డాటా ఇంటితో అర్హులకు త్వరలోనే 6 గ్యారెంటీలు నెరవేరుస్తామని ఆయన అన్నారు. ప్రజలకు, ప్రభుత్వ అధికారులు స్థానిక సంస్థలల నాయకులకు నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు బేతాళ్ళ శ్రీనివాస్ 18వ మహాపడిపూజ పూర్తి చేసుకుని శబరిమలై బయలుదేరుతున్న సందర్భంలో ఆయన సన్నిధానంలోని పూజకు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య హాజరై బేతాళ శ్రీనివాస్‌కు 18వ అయ్యప్ప మాలధారణ భాగంగా ఆయనకు కొబ్బరి చెట్టును అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేకు శాలువా కప్పి మెమోంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గిదబాల నర్సింహాయాదవ్, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో సరిత, స్థానిక సర్పంచ్ రాంపల్లి మహేష్‌గౌడ్, తిమ్మాపూర్ ఎంపీటీసీ శ్రీహరినాయక్, స్థానిక ఎంపీటీసీ మైలారం ఈదమ్మ, యాదయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సింగిర్తి మల్లేశం, సీనియర్ నాయకులు మర్రి భగవంతురెడ్డి, మర్రి కృష్ణారెడ్డి, మైలారం ఈశ్వర్, బైక్ రాజేష్, పైలెట్ జూపల్లి శ్రీకాంత్, ఆయా గ్రామసర్పంచ్‌లు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి శాఖ సంయుక్త కార్యదర్శి నవీన్ కుమార్ షా



**బీబీనగర్, జనవరి 8 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకునేలా క్షేత్ర స్థాయి నుంచి ప్రజలకు అవగాహన కల్పించాలని కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి శాఖ సంయుక్త కార్యదర్శి నవీన్ కుమార్ షా తెలిపారు. సోమవారం బీబీనగర్ గ్రామ పంచాయతీలో స్వయం సహాయక సంఘాల మహిళలు, ప్రజలు, వ్యాపారస్థులతో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అవగాహన కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 2047 నాటికి అభివృద్ధి చెందిన స్వాలంభన భారతదేశంగా తీర్చిదిద్దడంలో కృషి చేస్తామని, ఐక్యతను బలోపేతం చేస్తామని, పౌర విధులు నిర్వహిస్తామని ప్రజలు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన నవీన్‌కుమార్ షా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, తమ జీవన ప్రమాణాలను పెంచుకోవాలన్నారు. ఆయుష్మాన్ భావరత్, ఉజ్వల, ప్రధాన మంత్రి జన ధన్ యోజన, సురక్ష బీమా యోజన, జీవన జ్యోతి బీమా యోజన, ముద్ర యోజన, గ్రామీణ జీవనోపాధి పథకం తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలతో లబ్ధిపొందిన లబ్ధిదారులు తాము ఏ విధంగా పథకాలను సద్వినియోగం చేసుకుంటున్నామో, తమ ఆర్థిక అభివృద్ధికి దోహదపడిన విజయగాధలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోలి ప్రణిత పింగల్‌రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ రామకృష్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఎంపిడిఓ శ్రీవాణి, ఎపిజివిబి బ్యాంకు మేనేజర్ శంకర్‌రెడ్డి, ఎంపిఓ స్వాతి, మెడికల్ ఆఫీసర్ యాదగిరి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

